
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
మంగళవారం 2 జనవరి 2018



▶▶ హ్యాపీ న్యూ ఇయర్ సార్..



సీఎం కేసీఆర్‌కు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును జిల్లా నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. - (ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)



4వ విడత షురూ..

నీటి నిల్వలు పెంచేందుకు.. చెరువుల పునరుద్ధరణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మిషన్ కాకతీయ పథకం కింద నాల్గోవ విడత పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రాష్ట్రంలోని చెరువులు, కుంటలన్నింటినీ ఐదేళ్లలో పునరుద్ధించేందుకు సర్కార్ మిషన్‌కాకతీయ పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా నాల్గోవిడత మిషన్ కాకతీయ కింద రంగారెడ్డి జిల్లాలో చెరువుల మరమ్మతులు చేపట్టేందుకు నిధులు విడుదల చేశారు. మొత్తం 14 చెరువుల పునరుద్ధరణ కోసం రూ.152 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. - వివరాలు 7లో..

- మిషన్‌కాకతీయ కింద కొత్త పనులు మంజూరు
- రంగారెడ్డి జిల్లాలో 14 చెరువులకు రూ.152లక్షలు
- వికారాబాద్ జిల్లాలో 32 చెరువులకు రూ.452లక్షలు



అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

గ్రామీణాభివృద్ధి పనులపై సమీక్షా సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి 20లో

సజావుగా ప్రజా పంపిణీ

- జిల్లాలో విజయవంతంగా ఈ పాస్ అమలు
- ప్రతి నెలా మిగులుతున్న 2 వేల టన్నుల బియ్యం
- గ్యాస్‌ను ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవు
- పెట్రోల్ బంకులు నిబంధనలు పాటించాల్సిందే
- రంగారెడ్డి జిల్లా డీఎస్‌వో గౌరీశంకర్

వివరాలు 2లో..

కొత్త.. కొత్తగా..

జిల్లాలో కొత్త సంవత్సర వేడకలను ఘనంగా జరుపుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ... కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో కుటుంబసమేతంగా ప్రతిఒక్కరూ దేవాలయాల వద్దకు వెళ్లారు. కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలని దేవుడిని వేడుకున్నారు. జిల్లాలోని పార్కులు, రిసార్ట్స్‌లో సందర్శకులు సందడి చేశారు. - లోపలి పేజీల్లో..



చిలుకూరు బాలాజీ ఆలయానికి పోటెత్తిన భక్తజనం

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

సజావుగా ప్రజా పంపిణీ

- జిల్లాలో విజయవంతంగా ఈ పాస్ అమలు
- ప్రతి నెలా మిగులుతున్న 2 వేల టన్నుల బియ్యం
- గ్యాస్‌ను ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవు
- పెట్రోల్ బంకులు నిబంధనలు పాటించాల్సిందే
- రంగారెడ్డి జిల్లా డీఎస్‌వో గౌరీశంకర్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)



జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ సజావుగా సాగు తోంది. జిల్లా కలెక్టర్ ఎం. రఘు నందన్‌రావు ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు జిల్లా లోని రేషన్ షాపులను, పెట్రోల్ బంక్‌లు, గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేస్తు న్నాం. నిబంధనలు పాటించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నాం.

జిల్లాలో మొత్తం 5.18 లక్షల ఆహార భద్రత కార్డులు ఉండగా అందులో 35 వేలు అంత్యోదయ, 4.82 లక్షల ఆహార భద్రత కార్డులున్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఈ పాస్ విధానం విజయవంతంగా అమలవుతుంది. ఈ పాస్ ప్రవేశ పెట్టిన మొదట్లో కొంత సాంకేతిక సమస్యలు తలెత్తినా... వాటిని అధిగమించడం జరిగింది. ఈ పాస్ విధానంతో అక్రమాలకు అడ్డుకట్ట వేయడం జరిగింది. ఈ విధానం వల్ల ప్రతి నెలా 2 వేల టన్నుల బియ్యం మిగులుతున్నాయి. ఈ పాస్ రాక ముందు బియ్యం పక్కదారి పట్టేవి. అర్హులైన నిరుపేదలకు ప్రతి నెలా బియ్యం సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలోని 11 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 1700 టన్నుల వరి ధాన్యాన్ని సేకరించడం జరిగింది. మిల్లర్లు 1997 టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉంది. ఇప్పటి వరకు మిల్లర్ల ద్వారా 513 టన్నులు ఇప్పటి వరకు తీసుకున్నాం. 60 శాతం బియ్యం రావాల్సి ఉంది.

జనవరి 31 వరకు సేకరిస్తాం. గ్యాస్ ఏజెన్సీలు గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే.. చర్యలు తప్పవు. నిబంధనల మేరకు డీలర్లు నడుచుకోవాలి. సిలిండర్‌ను ఎక్కువ ధరకు వినియోగిస్తే.. సమాచారం అందివ్వాలి. గ్యాస్ రీఫిల్ కోసం బుక్ చేసిన తర్వాత నిర్దేశిత సమయంలో గ్యాస్ సిలిండర్ ఇంటికి చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. పెట్రోల్ బంక్‌లపై ఇప్పటే దాడులు నిర్వహించాం. ప్రభుత్వ నిబంధనలను పాటించని 15 బంకుల యజమానులపై చర్యలు తీసుకోవడం జరిగింది. మధ్యాహ్నం భోజన బియ్యం పాఠశాలలకు సకాలంలో అందజేస్తున్నాం. వచ్చే 10 నెలలకు 9 వేల టన్నుల బియ్యాన్ని కమిషనర్ నిర్ధేశించారు. ఇప్పటికే 8100 టన్నుల బియ్యాన్ని సేకరించాం. మిగతా 900 టన్ను బియ్యం 15 రోజుల్లో సేకరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

వర్తమానం



శివరాంనగర్ హనుమాన్ దేవాలయ సమీపంలో నిలిచిన వర్షపు నీరు (ఫైల్)

రోడ్లు బాగుపడేనా..!

- శాటిలైట్ పనులతో ధ్వంసమైన రోడ్లు
- ప్రజలకు తప్పని అవస్థలు

వికారాబాద్ అర్బన్ : వికారాబాద్ పట్టణంలోని రోడ్లు గుంతలమయంగా మారాయి. మెయిన్ రోడ్ల నుంచి గల్లీ రోడ్ల వరకు అన్నీ గుంతలమయమే. జిల్లా కేంద్రమైన వికారాబాద్ పట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను పక్కన పెడితే, ఇక్కడి రోడ్ల దుస్థితి చూసి వివిధ పనులపైన ఇక్కడకు వచ్చే వారు ముక్కున వేలే సుకుంటున్నారు. ఏ రోడ్డుపై వెళ్లినా గుంతల్లో ప్రయాణించాల్సిందే. ఎక్కడ గుంత ఉందో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లోనైతే వాహనదారుల అవస్థలు వర్ణణాతీతంగా ఉంటున్నాయి. బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సి వస్తోంది.. వర్షపు నీరు చేరి రోడ్డుపైన ఎక్కడ గుంతలు ఉన్నాయనేది తెలియకుండాపోతోంది. రోడ్డుపైన నీరు నిలవడంతో ఎక్కడ పెద్ద గుంతలు ఉన్నాయి, ఎక్కడ లేవనేది తెలియని అయోమయ పరిస్థితుల్లో దేవుడిపై భారం వేస్తూ వాహనదారులు ప్రయాణం చేయాల్సి వస్తోంది. ప్రస్తుతం వికారాబాద్ పట్టణ జనాభా సుమారు 70 వేల వరకు ఉంటుంది. వికారాబాద్‌లోని 28 వార్డుల్లో చాలా చోట్ల గుంతలు లేని అంతర్గత రోడ్లు లేవు. ఉన్న చోట్ల రోడ్లన్నీ గుంతలతో ధ్వంసమయ్యాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి వేసిన సీసీ రోడ్లను శాటిలైట్ పనుల్లో పూర్తిగా తవ్వేసి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేశారు. ఆ తరువాత రోడ్లను అలాగే వదిలేశారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నా పాలక వర్గం ఆ దిశగా తగిన చర్యలు తీసుకోకపోవడం ప్రజలకు శాపంగా పరిణమించింది. శాటిలైట్ పనులతో ధ్వంసమైన సీసీ రోడ్లకు అవసరమైన నిధులు కేటాయించే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో మునిసిపల్ పాలకవర్గం విఫలమవుతోందని ప్రజలు మండిపడుతున్నారు. రోడ్లకు అక్కడక్కడ మరమ్మతు పనులు చేపట్టినా పూర్తి స్థాయిలో చేపట్టకపోవడంతో ప్రజలు అవస్థలు వర్ణణాతీతంగా మారాయి.

శాపంగా మారిన శాటిలైట్ పనులు

వికారాబాద్ పట్టణంలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధిపరచాలన్న ఉద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం శాటిలైట్ సిటీ పథకం కింద 176 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో తాగునీటి సరఫరా, అండర్ డ్రైనేజి వ్యవస్థ పనులు చేపట్టారు. అండర్ డ్రైనేజీ పనుల కోసం పాడైన సీసీ రోడ్ల స్థానంలో కొత్తగా రోడ్డు వేయాల్సి ఉన్నప్పటికీ అలాగే వదిలేశారు. అండర్ డ్రైనేజీ పనుల కోసం రోడ్లను పూర్తిగా గుంతలమయంగా మార్చారు. దీంతో వర్షం కురిస్తే చాలు పట్టణ ప్రజలు నరకం అనుభవించాల్సి వస్తోంది. పట్టణంలో పలు చోట్ల కాలు తీసి కాలు పెట్టలేని పరిస్థితి కనిపిస్తుంది.

పట్టించుకోని పాలక వర్గం

వికారాబాద్ పట్టణంలో రోడ్లు పూర్తిగా అధ్వాన స్థితిలో ఉన్నా... పాలక వర్గం ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిని వ్యక్తం చేస్తూ చేతులెత్తేస్తోంది. మునిసిపల్ పాలక వర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి రాలేదని పాలక వర్గం వారు ప్రతి సమావేశంలో చెబుతుంటారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకుండా ఎక్కడ నుంచి తెచ్చి పనులు చేయాలని వారంటున్నారు. ఈ మునిసిపాలిటికీ ఎప్పుడు నిధులు వచ్చి ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందో, లేదో తెలియక పట్టణ ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. పేరుకే జిల్లా కేంద్రమని, కాలనీల్లోని అంతర్గత రోడ్లలో కనీసం నడువలేని పరిస్థితి నెలకొందని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు. ప్రధాన రోడ్లలో కనీసం 20, 30 ప్రదేశాల్లో గుంతలు ఉండగా, ప్రధాన రోడ్డుపై ఇప్పటి వరకు డివైడర్ ఏర్పాటు చేయకపోవడంతో అనేక మంది వాహనదారులు నిత్యం ఎక్కడో ఒకచోట కింద పడుతున్నారు. అంతర్గత రోడ్లలోనైతే చెప్పాల్సిన పనిలేదు. బయటకు రావాలంటే బురదలోనే ప్రయాణించాల్సిందే అన్న విధంగా రోడ్లు మారాయి. ఇప్పటికైనా మునిసిపల్ పాలకవర్గం, అధికారులు స్పందించి అధ్వానంగా మారిన రోడ్లను బాగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



శైలజ థియేటర్ రోడ్డులో శాటిలైట్ పనులతో ఏర్పడ్డ గుంత (ఫైల్)

బయట తిరగలేని పరిస్థితి

వికారాబాద్ పట్టణంలోని ప్రధాన రోడ్లలో సైతం గుంతలను పూడ్చలేదు. ఇక కాలనీల జోలికి వస్తే చాలా చోట్ల సీసీ రోడ్లు లేవు. శాటిలైట్ పనుల అనంతరం అక్కడక్కడ కొంత మరమ్మతులు చేపట్టినా ఎక్కడా కూడా ఆ పనులు పూర్తి స్థాయిలో చేపట్ట లేదు. దీంతో కాలనీల్లో తిరగాలంటే అవస్థలు పడాల్సి వస్తోంది.



- పిమల్లేశం, టీమాస్ జిల్లా కన్వీనర్, వికారాబాద్

కాలు తీసి కాలుపెట్టలేని పరిస్థితి

వికారాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లోని అంతర్గత రోడ్లు కాలు తీసి కాలు పెట్ట లేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఎక్కడ చూసినా వర్షపు నీరు నిండి ఎక్కడ గుంత ఉందో తెలియక ఆందోళన చెందాల్సి వస్తోంది. జిల్లా కేంద్రమై ఏడాది కావస్తున్నా పట్టణంలో రోడ్లు సరిగ్గా లేవంటే ఈ జిల్లా చేసుకుంది ఎందుకో అర్థం కావడం లేదు.



- పాల లక్ష్మణ్, శివరాంనగర్

రోడ్ల సమస్య పరిష్కరిస్తాం..

మునిసిపల్‌కు వచ్చిన 14వ ఆర్థిక సంఘం నిధులతో ఆయా కాలనీల్లో నెలకొన్న రోడ్ల సమస్య పరిష్కరిస్తాం. శాటిలైట్ పనుల వల్ల అక్కడక్కడ ఏర్పడ్డ గుంతలను పూడ్చివేసే చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే మునిసిపల్ తరఫున అత్యవసరమైన సీసీ రోడ్లు వేయడం, డస్ట్ వేయడం వంటి చర్యలు ఎప్పటికప్పుడు చేపడుతున్నాం.



-సత్యనారాయణరెడ్డి, మునిసిపల్ కమిషనర్, వికారాబాద్

భక్తి

భక్తుల కోరికలు తీర్చే రామలింగేశ్వరుడు



మేడ్చల్ : మేడ్చల్ జిల్లా మేడ్చల్ రామలింగేశ్వరస్వామి భక్తుల కోరికలు తీర్చేస్వామిగా ప్రసిద్ధిగాంచారు. మేడ్చల్ పట్టణంలో గిర్మాపూర్‌కు వెళ్లే మార్గంలో రైలు గేటు అవతల గల గుట్టల్లో అత్యంత పురాతనమైన రామలింగేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన స్వామివారు భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్నారు. ప్రతీ సంవత్సరం రామలింగేశ్వర స్వామి ఉత్సవాలను, జాతరను కన్నుల పండువగా నిర్వహిస్తారు. కార్తీక మాసోత్సవాలు, శివరాత్రి ఉత్సవాలను కూడా వైభవంగా నిర్వహిస్తారు. జాతర సమయంలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు నగరంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివస్తారు. ప్రతి సోమవారం ఆలయం వద్దకు పెద్దఎత్తున భక్తులు తరలివస్తుంటారు. స్వామి వారికి పలు రకాల అభిషేకాలతో పాటు ఆకాశదీపం కూడా ఏర్పాటు చేస్తారు. విశాలమైన వాతావరణంలో గుట్టల్లో బండకింద కొలువుతీరిన స్వామివారు భక్తులు కొంగుబంగారంగా విరాజిల్లుతున్నారు.

ఉద్యోగపర్వం

రేషన్ డీలర్లకు రూ. 30 వేల వేతనం చెల్లించాలి

- బల్లి శ్రీను, మేడ్చల్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు



మేడ్చల్ : రేషన్ డీలర్లకు గౌరవవేతనంగా రూ. 30 వేలు ప్రభుత్వం చెల్లించాలి. మేడ్చల్ జిల్లాలో 636 మంది డీలర్లు కొన్ని సంవత్సరాలుగా రేషన్ దుకాణాలను నమ్ముకునే జీవనం సాగిస్తున్నారు. గౌరవ వేతనంగా 30 వేలు ఇవ్వడంతో పాటు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలి, డబుల్ బెడ్‌రూంలు, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలి. ప్రభుత్వం నగదు బదిలీ ఆలోచన చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లు ఆందోళనకు గురౌతున్నారు. పలుమార్లు ప్రభుత్వం డీలర్లతో చర్చలు జరిపి పలు హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ అమలు కాలేదు. ప్రభుత్వం డీలర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. చర్చలు జరుపుతూ డిమాండ్లను పరిష్కరిస్తామని హామీలు ఇస్తూనే కాలం వెళ్లదీస్తోంది. ప్రభుత్వం డీలర్లకు గౌరవ వేతనంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలి. ఏళ్ల తరబడి రేషన్‌షాపులపైనే ఆధారపడి జీవిస్తున్న డీలర్ల సమస్యలను ప్రభుత్వం గుర్తించి సరైన నిర్ణయం తీసుకోవాలి.

వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురి మృతి

- కోనాపూర్ గేటు వద్ద రోడ్డు ప్రమాదం
- ఇద్దరు రైతుల దుర్మరణం
- మరో ఇద్దరు డ్రైవర్లకు తీవ్రగాయాలు
- కర్నూల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- మధురాపురంలో తీవ్ర విషాదం
- ఇరువురి యువకుల దుర్మరణం
- మరో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం కోనాపూర్ గేటు వద్ద శ్రీశైలం -హైద్రాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతులు దుర్మరణం చెందగా, మరో ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కొత్త సంవత్సరం ప్రారంభంలో చోటు చేసుకున్న ఈ సంఘటన పలువురిని కలిచివేసింది. ఆమనగల్లు ఎస్ఐ ఎల్లపురెడ్డి రామలింగారెడ్డి కథనం ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లికి చెందిన చిందం ముత్తయ్య (46), తాడూరు మండలం గుట్టలపల్లి గ్రామానికి చెందిన కెంచ పర్వతాలు (25) అనే రైతులు కల్వకుర్తి మండలం గుండూర్‌కు చెందిన గోపాల్‌అనే వ్యక్తి బోలేరో వాహనంలో కూరగాయలను విక్రయించడానికి హైద్రాబాద్ బయలుదేరారు. మార్గ మధ్యలో ఆమనగల్లు మండలం కోనాపూర్ గేటు వద్ద కూరగాయలు తీసుకుపోతున్న బోలెరో వాహనం, ఎదురుగా కడ్తాల వైపు నుంచి ఆమనగల్లు వస్తున్న టాటా గ్జినాన్ లు వేగంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బోలెరోలో ఉన్న రైతులు ముత్తమ్య, పర్వతాలు అక్కడికక్కడే వాహనంలో ఇరుక్కొని దుర్మరణం చెందారు. రెండు వాహనాల డ్రైవర్లు డేరంగుల రవి, సాయిలు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రామలింగారెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి, మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



మృతి చెందిన రైతులు ముత్తయ్య, పర్వతాలు

తిరుపతి వెళ్లి వస్తూ..

షాద్‌నగర్: కర్నూల్ జిల్లా సిరివెల్ల మండల సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందారు. మరో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడడంతో ఫరూఖ్‌నగర్ మండలంలోని మధురాపురం గ్రామంలో విషాదం నెలకొంది. ఫరూఖ్‌నగర్ మండలం మధురాపురం గ్రామానికి చెందిన వన్నాడ ప్రవీణ్‌గౌడ్(25), బూర్గుల చంద్రమోహన్ గౌడ్(24), బొమ్ము ప్రవీణ్‌గౌడ్(25), గయ్యం అర్జున్‌రెడ్డి(25)లతో పాటు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న కర్ణాటక రాష్ట్రం సేడం ప్రాంతానికి చెందిన నందు(26)లు కలిసి కారులో తిరుపతి వెళ్లారు.

తిరుగు ప్రయాణంలో కర్నూలు జిల్లా సిరివెల్ల మండల సమీపంలోకి రాగానే రోడ్డు మరమ్మతు పనుల్లో ఉండి రోడ్డుపైనే నిలిపివేసిన ఎక్స్‌కవేటర్‌ను ఢీకొట్టారు. ప్రమాదంలో కారు డ్రైవింగ్ చేస్తున్న నందుతో పాటు ముందు సీట్లో కూర్చున్న వన్నాడ ప్రవీణ్‌గౌడ్‌లు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కారు వెనుక సీట్లో కూర్చున్న బొమ్ము ప్రవీణ్‌గౌడ్, బూర్గుల చంద్రమోహన్‌గౌడ్‌ల రెండు కాళ్లు విరగగా అర్జున్‌రెడ్డి దవడ, తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురికి చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.



మృతిచెందిన ప్రవీణ్‌గౌడ్, నందు

మరోఘటనలో యువకుడి మృతి

షాద్‌నగర్‌రూరల్: షాద్‌నగర్ పట్టణ శివారులోని కేశంపేట బైపాస్ చౌరస్తాలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందినట్లు ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన విజయ్‌జ్యోషి(23), తన స్నేహితులు కృష్ణ, నీలేష్‌తో కలిసి జడ్చర్లలో ఉన్న స్నేహితుడి వద్దకు స్కూటీపై వెలుతున్నట్లు తెలిపారు. రాత్రి 11:30 సమయంలో కేశంపేట బైపాస్ చైరస్తాలో స్కూటీనీ ఆపి హోటల్‌లో స్నాక్స్ కొనేందుకు విజయ్‌జోషి రోడ్డు దాటుతుండగా జడ్చర్ల వైపు నుంచి హైదరాబాద్ వైపు వెలుతున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పశువుల పాక దగ్ధం

- నాలుగు ఆవులకు తీవ్రగాయాలు


ఆమనగల్లు: మండలం పరిధిలోని పోలెపల్లి గేటు సమీపంలో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకుని నల్లవారిపల్లి గ్రామానికిచెందిన రైతు గజ్జె చంద్రయ్య కు చెందిన పశువుల పాక పూర్తిగా దగ్ధమైంది. పొలం వద్ద చంద్రయ్య పశువుల కోసం పశువుల కొట్టం ఏర్పాటు చేశారు. రోజు వారి మాదిరిగా కొట్టం కింద ఆవులు, పశువులను కట్టివేసి ఇంటికి వచ్చాడు. ఉదయం వెళ్లి చూడగా పాక పూర్తిగా కాలిపోయి దానికింద ఉన్న ఆవులు కాలి కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ ప్రమాదంలో పశువుల కొట్టం కింద కట్టేసి ఉన్న ఆవులపై పశువుల పాక పైభాగంలో ఉన్న కాలుతున్న తాటికమ్మలు పడి నాలుగు పశులు తీవ్రంగా గాయపడ్డాయి. ఒక ఆవు చావుబతుకుల్లో ఉండగా మూడు తీవ్రంగా గాయాల పాలు కాగా ఆమనగల్లు పశువైద్య అధికారి రుద్రాక్ష విజయ్ అక్కడి చేరుకొని చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ ఆవుల విలువ రూ.3 లక్షల వరకు ఉంటుందని రైతు చంద్రయ్య తెలిపాడు. విషయం తెలుసుకున్న అవురుపల్లి ఎంపీటీసీ గౌని లాలయ్యగౌడ్ పశువుల పాకను పరిశీలించి రైతును పరామర్శించారు. ప్రభుత్వ పరంగా చంద్రయ్యను ఆదుకోవాలని కోరారు. అదేవిదంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి సంఘటనా స్థలానికి చేరుకొని కాలిపోయిన గుడిసెను పరిశీలించి రైతును ఓదార్చారు. పరామర్శించిన వారిలో అరుపల్లి సర్పంచ్ నారాయణ పలువురు నాయకులు ఉన్నారు.



కాలిన ఆవులను పరిశీలిస్తున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి

అట్టహాసంగా ఉప ఎన్నిక నామినేషన్

చేవెళ్ల: శంకర్‌పల్లి మండలం జన్వవాడ గ్రామంలో జరిగే ఎంపీటీసీ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియా అట్టాహసంగా జరిగింది. ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఆ గ్రామానికి చెందిన మల్లేశ్‌గౌడ్ సోమవారం శంకర్‌పల్లి మండల పరిష్యత్ కార్యాలయంలో నామిషన్ పత్రాలను ఎన్నికల అధికారి జగన్‌రెడ్డికి అందజేశారు. నామినేషన్ సందర్భంగా మండల కేంద్రంలో బ్యాండ్ మేళాలతో పాటు, టపాకాయలు కాలుస్తూ ఊరేగింపుగా మండల పరిష్యత్ కార్యాలయానికి వందల సంఖ్యలో కార్యకర్తలతో నామినేషన్ వేయడానికి చేరుకున్నారు. ఈ నెల 11వ తేదిన జన్వవాడ ఎంపీటీసీ అభ్యర్థికై ఎన్నికలు జరుగనున్నాయి. కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఒగ్గు మల్లేశ్‌యాద్, టీపీసీఎస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు ఆశోక్‌కుమార్, రవీందర్‌గౌడ్, సర్పంచ్‌లు శ్రీధర్, మాణిక్‌రెడ్డి, ఉప సర్పంచ్ దండు సంతోష్‌కుమార్, వార్డు సభ్యుడు మధు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసుదేవ్‌కన్నా, మాజీ ఎంపీపీలు. సత్యనారాయణ, నర్సింహ, నాయకులు ఐలయ్య, క్రిష్ణ, నర్సింహ, నర్సింహ, వెంకటేశ్, ఆశోక్, లింగయాదయ్య, రాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



నామినేషన్ వేస్తున్న నాయకులు

భారీ మెజారిటీతో గెలిపించాలి

టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

శంకర్‌పల్లి మండలంలోని జన్వవాడ గ్రామంలో జరిగే ఎంపీటీసీ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ మల్లేశ్‌గౌడ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం అభ్యర్థి నామినేషన్ వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు తెలిసే విధంగా ప్రచారం చేయాలన్నారు.

గ్రామీణ బ్యాంకులో చోరీ యత్నం

ఆదిభట్ల : తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి విఫలయత్నం చేశారు. పోలీసుల కథనం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్నెగూడలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉంది. బ్యాంకు వెనక భాగంలో వాచ్‌మెన్ ఉండే గది తాళాలు దుండగులు పగులగొట్టి బ్యాంకు లాకర్ గది గోడకు కన్నం వేసి లోనికి వెళ్లారు. లాకర్‌ను ధ్వంసం చేయడానికి తీవ్రంగా యత్నించారు. లాకర్ తెరుచుకోకపోవడంతో దుండగులకు డబ్బు దోచుకునేందుకు వీలు కుదరలేదు. బ్యాంకులో మరేచోటైనా డబ్బు ఉంటుందని పలు చోట్ల వెతికారు. బ్యాంకులో నగదు దోచుకునేందుకు సాధ్యంకాలేదు. డిసెంబర్ 31 సంబరాలు జనం ఉండగా దుండగులు బ్యాంకు చోరీకి యత్నించి విఫలమయ్యారు. ఈ చోరీలో ఐదుగురు దుండగులు వచ్చి ఉంటారని ఆదిభట్ల పోలీసులు అనుమానిస్తున్నారు. బ్యాంకులో గల సీసీ కెమెరా పుటేజీలను పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలన చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని సీఐ గోవిందరెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ పరిశీలించారు. సంఘటనా ప్రదేశానికి డాగ్‌స్క్వాడ్‌లను రప్పించారు. గా బ్యాం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమంగా గుట్కా తరలిస్తున్న డీసీఎం పట్టివేత

శంషాబాద్‌రూరల్: గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా గుట్కాలను తరలిస్తున్న డీసీఎంను శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు పట్టుకుని శంషాబాద్ రూరల్ పోలీసులకు అప్పగించిన్నట్లు సమాచారం. విశ్వనీయ సమాచారం మేరకు ఆదివారం అర్ధరాత్రి కర్నాకట నుంచి గుట్టుచప్పుడు కాకుండా హైదరాబాద్‌కు ఒక డీసీఎం వ్యాన్‌లో కూరగాయలు తరించే ఖలీ పెట్టేలు అడ్డం పెట్టుకుని తరలిస్తుండగా తొండుపల్లి వద్ద ఎస్‌వోటీ పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు నిందితులను కూడ అదుపులోకి తీసుకుని శంషాబాద్ రూరల్ పోలీసులకు అప్పగించిన్నట్లు సమాచారం. అయితే నేడు సైబరాబాద్ కమిషనరేట్‌లో నింధితులను మీడియా ముందు ప్రవేశ పెట్టనున్నట్లు విశ్వనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

రౌడీషీటర్ రిమాండ్

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంకు చెందిన రౌడీ షీటర్ ఎంఏ పర్వేజ్ (32) మద్యంతాగి బార్‌లో గొడవకుదిగి కౌంటర్‌ను ధ్వంసం చేసినందుకుగాను అతన్ని ఆదివారం రాత్రి అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ వాసం స్వామి తెలిపారు. ఇతను శనివారం రాత్రి దుర్గా భవాని బార్ అండ్ రెస్టారెంట్, సుచిర బార్ అండ్ రెస్టారెంట్‌లో మద్యం తాగి గొడవకు దిగడమేగాక కౌంటర్‌ను ధ్వంసం చేసినట్లు ఆయన చెప్పారు. అంతేగాక డిసెంబర్ 5న మహాలక్ష్మి బట్టల షాపులో కౌంటర్ ధ్వంసం చేశాడని అతనిపై కేసులు నమోదుచేసి రిమాండ్‌కు పంపినట్లు ఆయన చెప్పారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 41 కేసులు నమోదు



తొండుపల్లి వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న సీఐ రంగారెడ్డి

శంషాబాద్‌రూరల్: డిసెంబర్ 31 ను దృష్టిలో పెట్టుకుని శంషాబాద్ ఆర్జీఐఏ ట్రాఫిక్ పోలీసులు సీఐ డీవీ రంగారెడ్డి అధ్వర్యంలో మూడు టీంలుగా ఏర్పడి రాళ్లగూడ, ట్రైడెంట్ ఆస్పత్రి, తొండుపల్లి టోల్‌గేటు వద్ద ఆదివారం అర్ధరాత్రి డ్రైంక్ ఆండ్ డ్రైవ్‌లు నిర్వహించారు. ఇందులో 41 కేసులు నమోదు కాగా అందులో 21 కార్లు, 17 బైకులు, 3 డీసీఎంలు సీజ్ చేశామని డ్రైవర్లపై కేసులు నమోదు చేశామని సీఐ తెలిపారు. చెప్పారు. అుతే గత ఏడాది కేవలం 7 డ్రైంక్ ఆండ్ డ్రైవ్ కేసులు కాగా ఈ ఏడాది 41 కేసులు నమోదు చేశామని చెప్పారు. ఈ సారి కేసులు పెరిగాయని చెప్పారు.

పది మందిపై..

ఇబ్రహీంపట్నం: ఆదివారం రాత్రి మద్యంతాగి వాహనాలు నడుపుతున్న పది మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం సీఐ వాసం స్వామి తెలిపారు. ఆదివారం రాత్రి సాగర్ ప్రదాన రహదారిపై బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు చేయగా వాహనాలు నడుపుతూ మద్యం తాగిన పది మంది పట్టుబడినట్లు ఆయన చెప్పారు. వీరిని మంగళవారం కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన చెప్పారు.



అయ్యప్ప నామస్మరణంతో అయ్యప్పస్వామి దేవాలయం మారుమ్రోగింది. 41 రోజుల పాటు దీక్షబూనిన అయ్యప్పస్వాములు సోమవారం చేవెళ్లలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి శబరికి బయలుదేరారు. చేవెళ్ల సన్నిధానంతో పాటు మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలోని అయ్యప్పస్వాములు దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. -చేవెళ్ల

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు
- చేవెళ్ల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామిని ఒక్కరోజే 25 వేలకుపైగా దర్శించుకున్న భక్తులు

చేవెళ్ల : నూతన సంవత్సరం వేడుకలను చేవెళ్ల నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రజలు పెద్ద ఎత్తున ఆయా మండలాల్లో ఉన్న దేవాలయాలను సందర్శించారు. కొత్త సంవత్సరం సందర్భంగా మండల ప్రజలు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిల్లిపాది అంతా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామితో పాటు అయ్యప్పస్వామి, ఆంజనేయస్వామి, శివాలయం, కొనగట్టులోని శివాలయం, బ్రహ్మగిరి క్షేత్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దర్శించుకున్నారు. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకు దేవాలయాలకు భక్తుల తాకిడి కొనసాగింది. నిరంతరాయంగా భక్తులు దేవాలయాల్లో స్వామివారిని దర్శించుకున్నారు. వేంకటేశ్వర దేవాలయం ఈవో శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు వామానాచార్యులు, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. దీంతో ఉదయం తెల్లవారు జాము 4 గంటల నుంచి రాత్రి వరకు సుమారు 20 వేల నుంచి 25 వేలకు పైగా భక్తులు వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, గ్రామస్థులు, ప్రజలు తదితరులు ఉన్నారు. అలాగే శంకర్‌పల్లి మండలంలో గల దొంతన్‌పల్లి గ్రామంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అన్ని గ్రామాల్లో నూనత సంవత్సరం వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.

2018 నూతన సంవత్సరం వేడుకలకు స్వాగతం పలికేందుకు చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంకర్‌పల్లి తదితర మండలాల్లోని యువత పెద్ద ఎత్తున స్వాగతం పలికింది. కొత్తేఏడాదికి రాకముందే ఆదివారం రాత్రి నుంచి అర్ధరాత్రి వరకు యువత పలుచోట్ల విందులు ఏర్పాటు చేసుకోని నూతన సంవత్సర వేడుకలను జోరుగా జరుపుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు విద్యుత్ అధికారులు విద్యుత్‌ను 2 నిమిషలపాటు నిలిపివేసి వెంటనే ఆన్‌చేయడంతో యువత రోడ్లపైకి హ్యాపీ న్యూ ఇయర్ అంటు కేకలు వేస్తు వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు. చేవెళ్ల సీఐ గురువయ్య, మొయినాబాద్ సీఐ సునీత ఆధ్వర్యంలో ఎస్సైలు శ్రీధర్‌రెడ్డి, క్రాంతి కుమార్, రవికుమార్, ఏఎస్సైలు హన్మంత్‌రెడ్డి, భీంరావు, మెహన్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, రాత్రి పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, యువత తదితరులు ఉన్నారు.



చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు

మొయినాబాద్‌లో: మండలంలోని కనకమామిడి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని మహబూబ్‌నగర్ ఎంపీ జితేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆయనకు అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు అక్కడ ఉన్న ఆయన ఆలయ అభివృద్ధి గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ చేపట్టాల్సిన పనులను స్థానికులు తెలియజేశారు. వివరాలు తెలుసుకున్న ఎంపీ ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఎంపీ జితేందర్‌రెడ్డిని గ్రామస్థులు సన్మానించారు. గత 6 సంవ్సత్సరాలుగా నూతన సంవత్సరం రోజు జితేందర్‌రెడ్డి కనకమామిడి దేవాలయానికి వస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మి, ఎంపీటీసీ జుంజూరు శోభ, మాజీ ఎంపీపీ ఖండిక రమేష్, బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు క్యామ పద్మనాభం, నాయకులు గూడూరు శ్రీనివాస్, వెంకటేష్, మల్లారెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి గణేష్‌రెడ్డి, ఎ జగదీష్, శ్రీనివాస్‌రెడ్డి గ్రామస్తులు వివిధ గ్రామాల భక్తులు ఉన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



కనకమామిడిలో స్వామివారిని దర్శించుకుంటున్న జితేందర్‌రెడ్డి దంపతులు



మంత్రి మహేందర్‌రెడ్డిని కలిసిన దేశమల్ల ఆంజనేయులు తదితరులు

షాబాద్ : కొత్త ఏడాదికి యువత ఘనంగా స్వాగతం పలికింది. 2017 ముగింపు సందర్భంగా గురువారం రాత్రి కేరింతలతో వీడ్కోలు పలుకుతూ... కొత్త ఏడాది 2018కు స్వాగతం పలికారు. మండలంలోని షాబాద్, సర్దార్‌నగర్, నాగర్‌కుంట, తళ్లపల్లి, రేగడిదోస్వాడ, నాగరగూడ తదితర గ్రామాల్లో యువతీ యువకులు రాత్రి 12 గంటలకు బాణ సంచాలు కాల్చి కేరింతలతో కేక్ కట్‌చేశారు. అలాగే తమకు కావాల్సిన హితులకు, బంధువులకు, పెద్దలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలను ఒకరికొకరు తెలుపుకునారు.. ఆదివారం గ్రామాలలో పలువురు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్యకు, ఎమ్మెల్సీ సరేందర్‌రెడ్డికి మండల ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో పద్మావతి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అంతా శుభమే అందరికి శుభమే జరగాలని కోరుకుంటూ కొత్త వసంతంలోకి అడుగుపెట్టారు. మహిళలు రాత్రి నుంచి తమ ఇళ్ల ముందు రకరకాల అందమైన ముగులు వేశారు. పలు చోట్ల కేక్ కట్ చేసి కొత్త సంవత్సరం వేడుకలు చేసుకున్నారు. అదే విధంగా పాత సంవత్సరం తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ ఎన్నో ఆశలతో 2018వ సంవత్సరానికి సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు స్వాగతం పలికారు. కొత్త సంవత్సరం సందర్భంగా నగరంలోని రవాణశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మొయినాబాద్ మండల నాయకులు

మొయినాబాద్: రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ హోంమంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సబితారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ.. రాష్ట్రంలో పాడిపంటలు బావుండాలని రైతులు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని అన్నారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త నర్సింహారెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు షాబాద్ దర్శన్, కోట్ల నరోత్తంరెడ్డి, మగ్‌బూల్, రాజిరెడ్డి, మానెయ్య, అశోక్‌రెడ్డి, రాంరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

వేర్వేరు ప్రమాదాలలో ఇద్దరు కార్మికుల మృతి

నార్సింగ్: సున్నపు సంచులు దించుతుండగా కుప్పకూలిన ఓ కూలి మృతి చెందిన సంఘటన నార్సింగ్‌లో జరిగింది. నార్సింగ్ పోలీసులుకథనం ప్రకారం మహాబూబ్‌నగర్ మద్దూర్ మండలం బోనివీడు గ్రామానికి ఎందిన పిల్లి వెంకటప్ప (55) కాంట్రాక్ట్ లేబర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను సోమవారం నాడు నార్సింగ్‌లో లారిల నుంచి సున్నం సంచులు దించుతుండగా కుప్ప కూలిపడిపోయాడు. ఇతన్ని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. దీంతో నార్సింగ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


వేడుకలకు వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల

నార్సింగ్: నూతన సంవత్సరం వేడుకలలో పాల్గొనేందుకు వెళ్లివచ్చేసరికి ఇల్లు దోచిపెట్టారు దొంగలు. నార్సింగ్ పోలీసుస్టేషన్ పరిధిలోని టులిప్‌గార్డెన్స్‌లో జరిగిన ఈ ఘటన వివరాలు ఈవిధంగా ఉన్నాయ. టులిప్‌గార్డెన్స్ ప్లాట్‌నెంబర్ 27కు చెందని సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కేశినేని శివప్రసాద్ ఆదివారం రాత్రి కొత్త సంవత్సరం సందర్భంగా బయటకు కుటుంబ సభ్యులతో కలసి వెళ్లారు . ఇక రాత్రి 12 గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగి రాగా ఇంటి బ్యాక్ సైడ్ డోర్ ఓపెన్‌గా కనిపించింది. అయితే వేయడం మరచిపోయామేమో అని పెద్దగా పట్టించుకోలేదు. ఇక తిరిగి సోమవారం ఉదయం ఇంట్లో వారి తల్లి గారి గదిలోకి వెళ్లి చూడగా అల్మారా తెరిచి ఉంది. దీంతో అందులో బంగారం, నగదు కనిపించకుండాపోయాయి. దొంగతనం జరిగిందని గమనించిన ఇతను నార్సింగ్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఆంగ్ల నూతన సంవత్సరానికి వ్యతిరేకం కాదు

- చిలుకూరు దేవాలయ అర్చకుడు రంగరాజన్

మొయినాబాద్: ఆంగ్ల నూతన సంవత్సరానికి తాను వ్యతిరేకం కాదని చిలుకూరు బాలాజీ దేవాలయం అర్చకుడు రంగరాజన్ తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని జరుపుకోకూడదని తాను ఎక్కడా చెప్పలేదన్నారు. బాలాజీ దేవాలయానికి వచ్చే భక్తులకు ఆలయ ప్రాంగణంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటే మాత్రం ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు అని చెప్పమన్నామని తెలిపారు. ఆలయం బయట ఎవరు ఎలా చెప్పుకున్నా తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. తన మాటలను కొందరు వక్రీకరిస్తున్నారని తెలిపారు. హిందూ ధర్మం, హిందువుల పండగల గురించి భక్తులకు వివరించడం జరుగుతుందని చెప్పారు. తెలుగు ప్రజలకు ఉగాది నూతన సంవత్సరం అని తెలిపారు. హిందూ దేవాలయ పూజారిగా హిందుల పండగలను, హిందువుల సంస్కృతి సంప్రాదాలయాలను తెలియ జేయడం పూజారిగా తన బాధ్యత అని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణకు సంబంధించిన విషయాలు భక్తులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. చిలుకూరు బాలాజీ ఆలయ విశిష్టతను భక్తులకు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తెలుగు పండుగల గురించి భక్తులు తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. అందుకోసమే తాను తెలుగు పండుగల గురించి భక్తులకు వివరించడం జరుగుతుందన్నారు.





మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కాలెయాదయ్య

మంత్రికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

చేవెళ్ల : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకోని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం నగరంలోని మంత్రి మహేందర్‌రెడ్డితో పాటు జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిలను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

మొయినాబాద్‌లో! రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యదయ్యకు మొయినాబాద్ మండల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మంత్రి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

- చేవెళ్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు

షాబాద్ : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని చేవెళ్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగరగూడ గ్రామంలోని శ్రీకృష్ణ దేవాలయంలో నూతన సంవత్సర సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సంతోషంతో ఉండాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు దైవ చింతనకు కొంత సమయాన్ని కేటాయించాలన్నారు.



ఆర్డీవో వెంకటేశ్వర్లుకు సన్మానం చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

మాడ్గుల విద్యార్థుల ప్రతిభ



మాడ్గుల : జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి సెలెక్షన్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచారు. లాంగ్‌జంప్‌లో సాయికుమార్ మొదటి, హైజంప్‌లో శివకుమార్ రెండో బహుమతి గెలుపొందినట్లు పీడీ నిర్మల తెలిపారు. జిల్లా స్థాయి సబ్ జూనియర్ పోటీల్లో గెలిచిన వీరిద్దరూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు




ఆమనగల్లులో కేక్‌కట్ చేస్తున్న ఆర్యవైశ్య మహిళా సంఘ సభ్యులు, ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న యువతులు

- అర్ధరాత్రి కేక్‌లు కట్ చేసి సంబరాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- నేతలకు అభిమానుల శుభాకాంక్షలు
- ఇళ్ల ముందు రంగవల్లికలు

ఆమనగల్లు : ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. యువతి, యువకులు ఉత్సాహంగా వేడుకలలో పాల్గొన్నారు. ఆదివారం అర్ధరాత్రి 2017కు వీడ్కోలు పలికి 2018 సంవత్సరానికి స్వాగతం పలికారు. పలు చోట్ల కేక్‌లు కట్ చేసి యువకులు సందడి చేశారు. కొన్ని చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బాణా సంచా పేల్చి మిఠాయిలుపంచారు. కేరింతలతో రహదారులపై యువత ఆనందాన్ని పంచుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఫోన్ల ద్వారా ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సోమవారం తెల్లవారుజామునే మహిళలు, యువతులు ఇండ్ల ముందు ముగ్గులేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. నూతన సంవత్సర నేపథ్యంలో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆమనగల్లు సాయిబాబా ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, వెంకటేశ్వర స్వామి ఆలయం, మార్కండేయ స్వామి ఆలయం, అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘం అద్యక్షురాలు పాపిశెట్టి కళ్యాణి ఆద్వర్యంలో కేక్‌కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. మహిళా సంఘం సభ్యులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆమనగల్లు పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది తో కలిసి సీఐ రవీంద్రప్రసాద్, ఇటీవలే సిఐగా పదోన్నతి పొందిన రామలింగారెడ్డి కేక్‌కట్ చేసి సందడి చేశారు.

కడ్తాల్ : నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో జిల్లాలో ప్రసిద్ది గాంచిన మైసిగండి మైసమ్మ దేవాలయం భక్తులతో కిక్కిరిసింది. తెల్లవారుజామునుంచే భక్తులు ఆలయానికి చేరుకొని పూజలునిర్వహించి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ శిరోలిపంతూ ఆధ్వర్యంలో ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలి వచ్చారు. వాహనాల పూజలు కూడా పెద్ద సంఖ్యలో జరిగాయి.. కడ్తాల, మైసిగండి లో జరిగిన నూతన సంవత్సర వేడుకలలో సర్పంచు వేణుగోపాల్, ఎంపీటీసీలు చేగూరివెంకటేష్, గురిగళ్ల లక్ష్మయ్య, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దశరథ్‌నాయక్, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు నేనావత్‌బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి లక్ష్మినర్సింహారెడ్డి, హన్మానాయక్, రామకృష్ణ, యాట నర్సింహ, నాయకులు పాల్గొన్నారు.

తలకొండపల్లి : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. డిసెంబర్ 31సెలవు రోజు కావడంతో గ్రామాలలో ఉదయం నుంచే యువతీ, యువకులు హాడావిడి చేశారు. అర్ధరాత్రి కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఉదయం ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అయా పార్టీల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .

మాడ్గుల : మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి యువకులు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. యువత ఆనందోత్సావాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. సోమవారం ఉదయం మహిళలు రంగురంగుల ముగ్గులేశారు.

నేడు గాలికుంటు టీకాలు

ఆమనగల్లు : మండల పరిధిలోని మేడిగడ్డ, శంకర్‌కొండ తండాలలో మంగళవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమనగల్లు పశువైద్య అధికారి రుద్రాక్ష విజయ్‌కుమార్ సోమవారం తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రోగులకు పండ్లు పంపిణీ



నేను సైతం జనచైతన్య సామాజిక సేవాసంస్థ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు ఈర్లపల్లి రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సంస్థ సభ్యులు, నాయకులు విఠాయిపల్లి రమేశ్, వెంకటయ్య, అహ్మద్, జంగయ్య, బాబా, డాక్టర్ లీలావతి, ఇందిరా, వేణు, నవాజ్ తదితరులు పాల్గొన్నారు. -(ఆమనగల్లు)

గొర్రెల యూనిట్ల పంపిణీ



రావిచేడ్ గ్రామానికి చెందిన 15 మంది గొల్ల, కురుమ, యాదవ్‌లకు గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి. సబ్సిడీపై మంజూరైన గొర్రెలను కొనుగోలు చేసి పశుసంవర్ధక శాఖ అధికారులు గ్రామానికి తీసుకువచ్చారు. సోమవారం గొర్రెల యూనిట్లును లబ్దిదారులకు సర్పంచ్ లక్ష్మికన్ననాయక్ పంపిణీ చేశారు. జేఏఈ రజిత, నాయకులు బాలకృష్ణ, కృష్ణయ్య, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రవి, రైతులు ఉన్నారు. -(కడ్తాల్)

‘24 గంటలు విద్యుత్ సరఫరా దేశంలోనే చరిత్రాత్మకం’

ఆమనగల్లు : వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా టీఆర్ఎస్ ప్రభుత్వ ఘనత అని, ఇది అత్యంత చారిత్రాత్మకమని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భారత దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా నిరంతర విద్యుత్ సరఫరా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఆమనగల్లు పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయరంగానికి నిరంతర విద్యుత్ సరఫరాను ప్రారంభించడం హర్షదాయకమన్నారు. ప్రజా విశ్వాసం కోల్పోయిన విపక్షాలు రాష్ట్రంలో ప్రతిదిరాజకీయం చేస్తూ అభివృద్ధి నిరోధకంగా మారాయని మండిపడ్డారు. వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా ప్రభుత్వ సాహసోపేత నిర్ణయమని టీఆర్ఎస్ రైతు విభాగం నాయకుడు రూపం వెంకట్‌రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల శ్రేయస్సును కాంక్షించి ఈ నిర్ణయంతీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు సుభాష్, గుమ్మకొండ రాజు, సయ్యద్ ఖలీల్, తదితరులు ఉన్నారు.



ఏసీబీ సీఐగా పదోన్నతి పొందిన ఆమనగల్లు ఎస్ఐ వై.రామలింగారెడ్డిని సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండల యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు కృష్ణయాదవ్, సురేష్‌నాయక్‌ల ఆధ్వర్యంలో సత్కరించి అభినందించారు. - (ఆమనగల్లు)

టీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కడ్తాల్ : వ్యవసాయ రంగానికి 24 గంటలు నిరంతరంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరాను ప్రభుత్వం ప్రారంభించడం పట్ల టీఆర్ఎస్ నాయకులు సోమవారం కడ్తాల మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. స్థానిక పాలశీతలీకరణ కేంద్రం ఎదుట శ్రీశైలం -హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచారు. అనంతరం ముఖ్య మంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టీఆర్ఎస్,కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. రైతు సమన్వయ సమితీ గ్రామ కన్వీనర్ గూడూరు గోపాల్ రెడ్డి , కడ్తాల టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జహంగీర్‌అలీ, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు హన్మనాయక్, నాయకులు పరమేశ్, కడారి రామకృష్ణ, నర్సింహ్మా, బిక్షపతి , శివయ్య, రాములు, హరికృష్ణ, వెంకటేశ్,లాయక్‌అలీ,భాస్కర్ రెడ్డి,చందు, హర్యానాయక్, చందోజి, తదితరులు పాల్గొన్నారు.



నేతలకు శుభాకాంక్షలు

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రిని కలిసి పండ్లు అందజేశారు. పలువురు మంత్రులను, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులను కూడా ఎమ్మెల్సీ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే, రేవంత్‌రెడ్డికి పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లోని వారి నివాసాలకు వెళ్లి పుష్పాగుచ్చాలందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. - (ఆమనగల్లు)



న్యూఇయర్ వేడుకలను ఆమనగల్లు పీఎస్‌లో ఘనంగా జరిపారు.సీఐ రవీంద్రప్రసాద్, ఎస్ఐ రామలింగారెడ్డి కేక్ కట్ చేశారు.
- ఆమనగల్లు

ఇబ్రహీంపట్నం

మండల పరిధి తుర్కగూడ గ్రామానికి చెందిన ఏనుగు నర్సింహారెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందినందున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1.75 లక్షలు మంజూరు కాగా చెక్కును ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సోమవారం అతని కుమారుడు నరేందర్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎంపల్ల నిరంజన్‌రెడ్డి, చిరంజీవి, శ్రీకాంత్‌లున్నారు. - ఇబ్రహీంపట్నం



సిగ్నల్ లేక పింఛన్ కష్టాలు



పింఛన్ కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు

మంచాల: పంచింగ్ మిషన్‌కు సిగ్నల్ అందక గ్రామాల్లో ఫించన్ పంపిణీ కష్టంగా మారింది. మంచాల మండల పరిధి బండలేమూర్ తదితర గ్రామాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. ఆయా గ్రామాల్లో ఫించన్ వితరణకు పోస్టాఫీస్ సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు. దీనిపై బండలేమూర్ సర్పంచ్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ సకాలంలో ఫించన్ అందక వయోవృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సిగ్నల్ సమస్యపై పరిష్కార మార్గాన్ని అన్వేషించి చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని కోరారు.

'ఆధార్' ఉంటేనే ఎరువులు

యాచారం: ఇక నుంచి రైతులు, ఎరువులు విత్తనాలు తీసుకోవాలంటే విధిగా ఆధార్ కార్డు తీసుకెళ్లాలని ఆధార్ కార్డు లేకుండ ఎరువులు, విత్తనాలు ఇచ్చేది లేదని యాచారం మండల వ్యవసాయాధికారి జి.ఎస్.సందీప్‌కుమార్ తెలిపారు. నేడు రబీలో ఎరువులు కొనుగోలు చేసే రైతులు విధిగా తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని పెట్టుకోవాలన్నారు.

'పూర్వవైభవం తీసుకువస్తా'

మంచాల: తెలుగుదేశం పార్టీ పూర్వవైభవానికి అహర్నిషలు కృషి చేస్తానని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సీహెచ్.చక్రపాణి పేర్కొన్నారు. టీడీపీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సీహెచ్.చక్రపాణిని మంచాల మండల నాయకులు సోమవారం శాలువాకప్పి సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్రకార్యదర్శి కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చీరాల రమేష్, మండల ఉపాధ్యక్షుడు వి.బద్రినాథ్‌గుప్త, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలం ఎలిమినేడు గ్రామంలో సోమవారం జరిగిన అయ్యప్పస్వామి మహాపడిపూజలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఎంపీటీసీ సదృష ప్రతాప్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, ఎంపల్ల నిరంజన్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాంరెడ్డి, శేఖర్ గౌడ్‌లున్నారు. - ఇబ్రహీంపట్నం



పంచాయతీలుగా మారనున్న గిరిజన తండాలు

మంచాల మండలంలో ఆరు.. స్వయం పాలనతో సమగ్రాభివృద్ధికి బాటలు..

మంచాల: గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తామనే ప్రభుత్వ ప్రకటనతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. 500 జనాభా కల్గిన తండాలు, అనుబంధ గ్రామాలను ఎంచుకునే క్రమంలో మంచాల మండలంలో అదనంగా ఆరు పంచాయతీలు పెరిగే అవకాశం ఉంది.. వీటిలో పి.సీ.తండా, అంబోత్ తండా, సత్యం తండా, కొర్రంతండా, కాగజ్‌ఘట్, చాంద్‌ఖాన్‌గూడ ఉన్నాయి. అయితే బౌగోళిక క్రమంలో పి.సీ.తండాలో ముచ్చర్లకుంట తండా కలిపే అవకాశం ఉంది. ఈ రెండు తండాలు ఆరుట్ల మేజర్ పంచాయతీకి అనుబంధంగా ఉన్నాయి. అంబోత్ తండా, సత్యంతండాలు లోయపల్లికి, కొర్రంతండా బోడకొండ గ్రామానికి అనుబంధంగా ఉన్నాయి. చాంద్‌ఖాన్‌గూడ, అస్మత్‌పూర్‌లు జాపాల గ్రామపంచాయతీకి అనుబంధంగా ఉండగా అస్మత్‌పూర్ పేరిట ప్రత్యేక పంచాయతీకి దూరం పరిగణలోకి తీసుకోవడం ఇబ్బందిగా మారింది. దీంతో చాంద్‌ఖాన్‌గూడ పంచాయతీ పేరిట అస్మత్‌పూర్‌ను కలుపుకుని ప్రత్యేక పంచాయతీగా ప్రకటించే వీలుంది. ఆయా గ్రామాల్లో 2011 సెన్సెస్ ప్రకారం జనాభాను పరిశీలిస్తే పీ.సి.తండాలో 1091, అంబోత్ తండాలో 1052, సత్యంతండాలో 578, కొర్రతండాలో 544 మంది, కాగజ్‌ఘట్ 896, చాంద్‌ఖాన్‌గూడ, అస్మత్‌పూర్ కలుపుకుని 1113 మంది జనాభా నివసిస్తున్నారు. ఇప్పటివరకు మండలంలో 17 గ్రామపంచాయతీలు ఉండగా అదనంగా ఏర్పాటుకాబోయే పంచాయతీలను కలుపుకొని మొత్తం 23 గ్రామపంచాయతీలు కావడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే వీటిని ప్రత్యేక పంచాయతీలుగా ఎప్పుడు గుర్తిస్తారనే దానిపైనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తదుపరి పంచాయతీ ఎన్నికలు మే నెలలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వం సూత్రప్రాయంగా వెల్లడించింది విదితమే కాగా కొత్తపంచాయతీల ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికే అసెంబ్లీ, కేంద్ర ఆమోదం పొందాల్సి ఉంది. ఏదైనా ఈ విషయంలో ప్రభుత్వం ముందుగా ఓ ప్రకటన చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రత్యేకంతో పెత్తనం నుంచి విముక్తి..

మేజర్ గ్రామపంచాయతీలకు అనుబందంగా కొనసాగిన తండాలు ఓ విదంగా నిర్లక్ష్యానికి గురయ్యాయనే చెప్పవచ్చు. ఎందుకంటే అనుబంధ తండాలపై పెద్ద గ్రామాల పెత్తనం కొనసాగేది. అదే స్థాయిలో రాజకీయ ఆదిపత్యంకూడా కొనసాగేది. ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే నిధులు ఎక్కువగా పెద్ద గ్రామాలకే పరిమితం చేసేవారు. దీంతో అనుబంధ గ్రామాలు నిరాధరణకు గురయ్యే పరిస్థితి ఉండేది. కానీ అనుబంధ గ్రామాల ప్రత్యేక పంచాయతీల ఏర్పాటుతో మేజర్ గ్రామాల ఆధిపత్యానికి బ్రేక్ పడే పరిస్థితి ఉంది. ప్రత్యేక సర్పంచ్ ఎన్నికతో అధికార వ్యవస్థ కూడా ఏర్పాటవుతుంది. దీంతో ప్రభుత్వ నిధులను తమ గ్రామంలో ఖ ర్చుచేసి మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవచ్చు. ఇంకా రిజర్వేషన్ల ఫలాలు కూడా దీర్ఘకాలం వారే అనుభవించే వెసులుబాటు కలుగుతుంది.



పంచాయతీగా ఏర్పాటుకానున్న పీ.సీ.తండా(పటేల్ చెర్వుతండా)

అంతదూరం పోవాలంటే ఇబ్బందిగా ఉంది



సర్పంచ్‌తో ఏదైనా పనిబడ్తే ఆరుట్లకు పోయెటోళ్లం.. మాతండా ఆరుట్లకు 7 కిలోమీటర్ల దూరం ఉంటది. పీసీ తండా పంచాయతీ చేస్తే కొంత దూరం తగ్గతది. సార్లంతా మా తండాకు వస్తరు. చాల మంచిగుంటది తొందరగా చెయ్యండి సారూ..

-మత్రూనాయక్, ముచ్చర్లకుంటతండా

ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి



తండాలు, అనుబంధ గ్రామాల ప్రత్యేక గ్రామపంచాయతీల ఏర్పాటుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి. మే నెలలో ఎన్నికలు అంటున్నరు. పంచాయతీల ఏర్పాటుపై పేర్లుతీసుకుని వదిలేసింద్రు. దీనిపై వెంటనే అసెంబ్లీలో బిల్లుపెట్టి ఆమోదం తీసుకోవాలి.

-కె.జగన్, కాగజ్‌ఘట్

న్యూ ఇయర్ సంబరాలు

యాచారం: నూతన సంవత్సర వేడుకలు యాచారం మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో ఆదివారం రాత్రి పది గంటల నుంచి యువకులు మైక్‌లు పెట్టి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. రాత్రి 12 గంటలకు కేక్‌లు కట్ చేసి సంబరాలు జరిపారు. ఈసందర్భంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగుకుండ పోలీసులు ఆయా గ్రామాలలో నిఘా వేసి భద్రతా చర్యలు తీసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం వరకు యాచారంలోని బేకరీలలోకేక్‌లు కొనుగోలు చేయడం కనిపించింది. ఆదివారం రెండు బేకరీలలో 180 కేక్‌లు కొనుగోలు చేశారని బేకరీల యజమానులు ఆంధ్రజ్యోతితో చెప్పారు. కాగా మాల్ నుంచి ఆగాపల్లి సమీపం వరకు యాచారం పోలీసులు రాత్రంతా పెట్రోలింగ్ చేశారు. పలు వాహనాలు తనిఖీ చేశారు.

ఆలయాల్లో పూజలు

సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా యాచారం మండలంలోని పలు గ్రామాలలో దేవాలయాల్లో భక్తులు పూజలు చేశారు. నందివనపర్తిలోని శ్రీనందీశ్వరాలయం, యాచారం మండల కేంద్రంలోని శ్రీతిరుమలానంద స్వామి ఆలయం, నల్లవెల్లిలోని శ్రీరామలింగేశ్వరాలయం, తక్కళ్లపల్లిలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాలలో భక్తులు పూజలు చేయడం కనిపించింది. మండల కేంద్రంలోని తిరుమలేషుని గుట్టపై వెలసిన శ్రీతిరుమలానంద స్వామి ఆలయం, చౌదర్‌పల్లి గేటు వద్ద గల శ్రీషిరిడి సాయిబాబ స్వామి ఆలయాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు పూజలు చేశారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

ఈ ఏడాది రాజకీయాలతీతంగా నియోజకవర్గ ప్రగతి కోసం పాటుపడతానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం యాచారం మండల జడ్పీటీసీ కర్నాటి రమేష్ గౌడ్‌తో పాటు మండల సహకారసంఘ చైర్మన్ నాయినిసుదర్శన్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తలారిమల్లేషలు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

స్ఫూర్తిజ్యోతి పౌండేషన్‌లో..

ఇబ్రహీంపట్నం: నూతన సంవత్సరం సందర్భంగా ఇబ్రహీంపట్నం సమీపంలోని వినోభానగర్‌లో స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్‌లో ఎంపీపీ నిరంజన్‌రెడ్డి అంధ విద్యార్థుల మధ్య సోమవారం కేక కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సంస్థకు ఆయన 25 వేల రూపాయలు సహాయం అందజేశారు. చూపు లేదని నిరాశకు లోనుగాకుండా విద్యార్థులు చదువుల్లో ముందుకుసాగాలని ఆయన అన్నారు. స్వాతంత్ర్య సమర యోదుడు మనోహర్ తన 99వ పుట్టిన వేడుకలను ఇక్కడే జరుపుకున్నారు.



కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకుంటున్న చిన్నారులు

హోంశాఖ మాజీ మంత్రికి శుభాకాంక్షలు

మంచాల: మంచాల మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం మాజీ హోంమంత్రి సబితాఇంద్రారెడ్డిని కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీరిలో బ్లాక్‌కాంగ్రెస్ నాయకులు కారింగ్‌జంగయ్యగౌడ్, లోయపల్లిమాజీ సర్పంచ్ మోతీరాం నాయక్, వెంకటేష్‌గౌడ్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



సబితాఇంద్రారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

నాల్గో విడత షురూ..

- మిషన్‌కాకతీయ కింద కొత్త పనులు మంజూరు
- వికారాబాద్‌లో 32 చెరువులకు రూ.452 లక్షలు
- రంగారెడ్డి జిల్లాలో 1 4 చెరువులకు రూ.152 లక్షలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

నీటి నిల్వలు పెంచేందుకు చెరువుల పునరుద్ధరణ కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన మిషన్ కాకతీయ పథకం కింద నాల్గో విడత పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్రంలోని చెరువులు, కుంటలన్నింటినీ అయిదేళ్లలో పునరుద్ధించేందుకు ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతి ఏటా 20 శాతం చెరువులను పునరుద్ధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. అయిదేళ్లలో చెరువులు, కుంటల్లో పూడిక తీసి, మరమ్మతులు చేసి పునరుద్ధించేందుకు దశలవారీగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది. ఇప్పటికే మూడు విడతలుగా మిషన్ కాకతీయ పనులు చేపట్టారు. అయితే తొలి విడత తప్పా మిగత విడత పనులన్నీ ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి. కొన్నిచోట్ల మూడో విడత పనులు ప్రారంభం కాలేదు. కాంట్రాక్టర్లకు డబ్బులు సకాలంలో చెల్లించకపోవడం కూడా పనుల పురోగతిపై ప్రభావం చూపింది. తాజాగా ప్రభుత్వం నాల్గో విడత పనులు కొన్ని మంజూరు చేసింది. ఈ ఏడాది ఈ పనులు చేపట్టనున్నారు. వాస్తవానికి నాల్గో విడత పనులు నవంబర్‌లోనే మంజూరు కావాల్సి ఉంది. గతంలో చేపట్టిన పనులు అసంపూర్ణంగా ఉండడంతో నాల్గో విడత పనుల మంజూరులో ఆలస్యం జరిగింది. ఇదిలాఉంటే నాల్గో విడత రంగారెడ్డి జిల్లాలో 14 చెరువుల మరమ్మతుల కోసం రూ. 152 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. మిషన్ కాకతీయలో భాగమైన 'మన ఊరు మన చెరువు' కింద కృష్ణా బేసిన్‌లోని చెరువుల పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఈ పనులు పూర్తిచేయాల్సి ఉంటుంది. ఫారూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామంలోని మాలకుంట పునరుద్ధరణకు రూ. 27.80 లక్షలు, ఎలకట్టలోని బాలసముద్రం పునరుద్ధరణకు రూ.22.9 లక్షలు, వడ్లోనికుంటకు రూ.15.3 లక్షలు, బూచిగూడలోని కల్వకుంట/కొత్తకుంటకు రూ.14.55 లక్షలు, కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలోని కేశరికుంటకు 5.32 లక్షలు, కుమ్మరికుంటకు రూ.4.35 లక్షలు మంజూరు చేశారు. అలాగే నందిగామ మండల కేంద్రంలోని మల్లాయి చెరువుకు రూ. 8.99 లక్షలు, కొత్తూరు మండలం పెంజర్లలోని పెద్దవాని చెరువుకు రూ. 10.76 లక్షలు, ఇన్‌ముల్‌నార్వాలోని తుమ్మలకుంటకు రూ. 5.04 లక్షలు, మంచాల మండలం ఆరుట్లలోని తిమ్మారెడ్డికుంటకు రూ.8.99 లక్షలు మంజూరు చేశారు.

అలాగే మంచాల మండం రేగుళ్లకుంటకు రూ. 2.94 లక్షలు, చిత్తాపూర్‌లోని బాలయ్యవంపు కుంటకు రూ.7.54 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలం దండు మైలారం గ్రామంలోని ఊటకుంటకు రూ.13.92లక్షలు, సాలకొందోని చెరువుకు రూ.3.76 లక్షలు మంజూరయ్యాయి.

వికారాబాద్ జిల్లా...

నాల్గోవిడత మిషన్ కాకతీయ కింద వికారాబాద్ జిల్లాలో పెద్ద సంఖ్యలో చెరువుల మరమ్మతులు చేపట్టేందుకు నిధులు విడుదల చేశారు. మొత్తం 32 చెరువుల పునరుద్ధరణ కోసం రూ.452 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో తాండూరు మండలం ఎల్మకన్ గ్రామంలోని ఊరకుంకు రూ.8.62 లక్షలు, బిజ్వార్‌లోని మంగలోనికుంటకు రూ. 15 లక్షలు మంజూరు చేశారు. అలాగే కరన్‌కోటలోని ఎర్రకుంటకు రూ.25.65 లక్షలు, గౌతంపూర్ గ్రామంలోని మల్లన్నకుంటకు రూ.25.45 లక్షలు మంజూరయ్యాయి బిజ్వార్ గ్రామంలోని గోట్లకుంటకు రూ.16.35 లక్షలు, కత్తిరావుకుంటకు రూ. 8.58లక్షలు, ఎల్మకన్నలోని కుమ్మరికుంటకు రూ.13.70 లక్షలు, బషీరాబాద్ మండలం మనతట్టి గ్రామంలోని కుమ్మరికుంటకు రూ. 14.93 లక్షలు మంజూరు చేశారు. అలాగే ఇదే గ్రామంలోని దువ్వకుంటకు రూ.14.90 లక్షలు, ఎక్మాయి గ్రామంలోని ఊర కుంటకు రూ.6.75 లక్షలు మంజూరు చేశారు. దోమ మండలం దాదాపూర్ గ్రామంలోని కొత్తబాయికుంటకు రూ. 13.85 లక్షలు, బొమ్మపల్లిలోని ఊరకుంటకు రూ. 6.75 లక్షలు, మోత్కూరులోని రాయి (శేరి)కుంటకు రూ.19.96లక్షలు, లింగంపల్లిలోని సంగటి కుంటికు రూ.15.02 లక్షలు, బ్రాహ్మణపల్లిలోని నర్సయకుంటకు రూ. 13.25 లక్షలు మంజూరు చేశారు. బాచుపల్లిలోని భూషన్నకుంటకు రూ. 12.80 లక్షలు, దిర్సంపల్లిలోని కుమ్మరి కుంటకు రూ.14.98 లక్షలు, మోత్కూరులోని నారయణకుంటకు రూ.20.74 లక్షలు మంజూరు చేశారు. అలాగే బొమ్మరాసిపేట మండలం రేగడిమైల్వార్ గ్రామంలోని జాతికుంటకు రూ.9.9 లక్షలు, లింగంపల్లిలోని ముల్వానిలో రూ.7.54 లక్షలు మంజూరు చేశారు. బొమ్మరాశిపేటలోని జాగకుంటలో రూ.6.3 లక్షలు, మఱ్రి కుంటకు రూ.8.32 లక్షలు, దుద్యాలలోని ఏదిగోనికుంటకు రూ. 20.66 లక్షలు, గాడిదులకుంటకు 9.78 లక్షలు, ఎరుపుమల్లలోని సుద్దకుంటకు రూ.28.98 మంజూరయ్యాయి.

అలాగే బొమ్మరాసిపేట లోని గాజులకుంటకు రూ.8.26లక్షలు, ఎర్రకుంటకు రూ.7.55 లక్షలు, హస్నాబాద్‌లోని ఎల్కచెరువుకు రూ. 17.02లక్షలు, బార్ల పోనికుంటకు రూ.9.44లక్షలు, రేణుకుంటకు రూ.14.70లక్షలు, కస్తూరి పల్లిలోని కోస్గిరెడ్డికుంటకు రూ.11.04 లక్షలు, పెద్దనందిగామలో చింతల్‌కుంటకు రూ.9.29లక్షల నిధులు మంజూరయ్యాయి.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

జిల్లాలో కొత్త సంవత్సర వేడకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో కుటుంబ సమేతంగా దేవాలయాలకు వెళ్లి అంతా మంచే జరగాలని దేవుడిని వేడుకున్నారు. జిల్లాలోని పార్కులు, రిసార్ట్స్‌లో సందర్శకులు సందడి చేశారు. జిల్లాలోని మొయినాబాద్ మండలం చిల్కూరు బాలాజీ దేవాలయంలో భక్తుల రద్దీ పెరిగింది. లక్ష మంది వరకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. లోటస్ టెంపుల్లో శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామిని, కొనగట్టు శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి, శివాలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శంషాబాద్‌లో నోవాటెల్, మహేశ్వరంలోని మ్యాక్ రిసార్ట్స్‌లో ఈవెంట్ నిర్వహించారు. శంషాబాద్ మండలం వెండికొండ సిద్దేశ్వరస్వామి, ధర్మగిరి ధర్మసాయి దేవాలయం, చెక్కర మఠం దేవాలయం, శృంగేరి పీఠం, అమ్మపల్లిలోని శ్రీసీతారామస్వామి దేవాలయం, గగన్‌పహాడ్‌లోని స్పటిక మహా శివలింగ స్వామిని దర్శించుకున్నారు. మొయినాబాద్ మండలం మృగవని జింకల పార్కుతో పాటు డ్రీమ్‌వ్యాలీవ్, ఆగ్రోఫాం, వ్యవసాయక్షేత్రాలు, ఫాంహౌస్‌ల్లో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. యువత ఉత్సాహంతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పట్టణాలో అంక్షలు అధికంగా ఉండటంతో పల్లెల్లో యువత హంగామ చేశారు. కాలనీల్లో కొన్ని కుటుంబాలు కలిసి వేడకలను నిర్వహించుకున్నారు.

'ఫార్మా' గగ్గోలు

- గ్రీన్ ఫార్మాసిటీ మైనింగ్ జోన్ల ఏర్పాటుకు అధికారుల కసరత్తు ● ఆందోళన చెందుతున్న ప్రజలు
- మాకింత విషం ఇస్తే చస్తాం... మా శవాలపై ఫార్మాకంపెనీ పునాదులు వేసుకోండి
- మేడిపల్లి అభిప్రాయ సేకరణ సభలో తేల్చి చెప్పిన గ్రామస్థులు
- కాలుష్య రహిత పరిశ్రమలను ఏర్పాటు చేసి ఆదుకోండి



మేడిపల్లిలో ఫార్మాకంపెనీ కోసం సేకరించిన పట్టాభూమి, యాచారం సమీపంలో వెలసిన క్రషర్‌మిషన్

యాచారం: గ్రీన్‌ఫార్మాసిటీ మైనింగ్‌జోన్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జోరుగా కసరత్తులు చేస్తుండడంతో యాచారం మండల వాసులు గగ్గోలు చెందుతున్నారు. ఈ రెండింటిని రద్దు చేయించడం కోసం తాము ఆందోళనకు దిగుతామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. కందుకూరు. యాచారం, కడ్తాల మండలాల మధ్య గల పచ్చటి పంట పొలాల్లో సుమారుగా 19వేల ఎకరాలలో గ్రీన్‌ఫార్మాసిటీ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆఘమేఘాల మీద భూసేకరణ చేస్తుంది. కందుకూరు. యాచారం మండలాల్లో ఇప్పటి వరకు ఆరు వేల ఎకరాల అస్సైన్డ్‌భూమి సేకరించారు. మరో వెయ్యి ఎకరాల పట్టాభూమి సేకరించారు. మిగిలిన 12వేల ఎకరాల భూసేకరణ కోసం రెవెన్యూ, టీఎస్‌ఐఐసీ అధికారులు రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. గ్రీన్‌ఫార్మాసిటీ ఏర్పాటుపై యాచారం మండలం మేడిపల్లిలో రెండు దఫాలుగా ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయసేకరణ సభలో ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ఫార్మాకంపెనీ ఏర్పాటు చేయరాదని మెజార్టీ రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల మేడి పల్లిలో 2002 ఎకరాల పట్టాభూముల సేకరణపై జరిగిన అభిప్రాయ సేకరణలో మాకింత విషమివ్వండి చస్తాం. మాశవాలపై ఫార్మాకంపెనీ పునాదులు వేసుకోవాలని పలువురు కన్నీళ్ల పర్యంతమయ్యారు. ఫార్మాకంపెనీ తప్ప కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని వివిధ రాజకీయ పక్షాల నాయకులు, ప్రజాప్రతినిదులు, రైతులు ప్రభుత్వాన్ని కోరారు. ఫార్మాకంపెనీ వస్తే ఈ ప్రాంతంలో జనం బతకలేరని పర్యావరణవేత్తలు ఆవేదన చెందారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఇతర దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తల మెప్పు కోసమే రైతుల నుంచి భూములు తీసుకుంటున్నారని విమర్శించారు. ఈ గుదిబండ ఇలా ఉండగానే యాచారం మండల ప్రజలపై మరో బాంబు వేయడం కోసం మైనింగ్ అధికారులు అతిగోప్యంగా పావులు కదుపుతున్నారు. యాచారంలోని 200, 105, 121, 126, 131,132 సర్వే నెంబర్లలో గల భూములలో క్రషర్లు బిగించడం కోసం కాంట్రాక్టర్లు యత్నిస్తున్నారు. యాచారం, తక్కళ్లపల్లి గ్రామాలలో మైనింగ్‌జోన్ కింద 12 క్రషర్లు బిగించడం కోసం కాంట్రాక్టర్లు జోరుగా పైరవీలు చేస్తున్నారు. మైనింగ్‌జోన్ కింద క్రషర్లు ఏర్పాటు చేస్తే యాచారం, చౌదర్‌పల్లి, గున్‌గల్, గడ్డమల్లాయాగూడ, మొండిగౌరెల్లి, గాండ్లగూడ, నక్కగుట్టతండా, తక్కళ్లపల్లి, వేపపురితండా, ఎర్రగొల్లతండా, తమ్మలోనిగూడ, చింతపట్ల, కొత్తపల్లి, మల్కీజ్‌గూడ గ్రామాల ప్రజలు అవస్తలు పడక తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు. క్రషర్ వ్యాపారులు జరిపే బాంబు పేలుళ్లతో బోర్‌బావులు మూత పడక తప్పవని పలువురు రైతులు ఆంధ్రజ్యోతితో వాపోయారు. పేలుళ్ల కారణంగా పెంకుటిండ్లు, స్లాబ్‌లు కూడా కూలే ప్రమాదముందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మొండిగౌరెల్లి, యాచారం గ్రామాల మధ్య గల క్రషర్ కారణంగా రెండు గ్రామాల జనం నానాగోస తీశారు. ఇండ్లు కూడా నెర్రలు పారాయి. ఇరు గ్రామాల జనం ఆందోళన చేయడంతో క్రషర్ నేడు మూతపడింది. నేడు మేడిపల్లిలో ఫార్మాకంపెనీ కోసం బారీగా భవనాలు నిర్మించాల్సి ఉంటుంది. ఇందుకు కంకర అవసరమవుతుంది. దీంతో తమకు బారీగా లాభాలు వస్తాయని క్రషర్ వ్యాపారులు భావించి నేడు క్రషర్లు తెరవడం కోసం మైనింగ్ అదికారుల వద్ద కాంట్రాక్టర్లు పైరవీలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. వీరు అధికార పార్టీ నేతల సహకారం కూడా తీసుకుంటున్నట్లు తెలిసింది. వచ్చే నెల క్రషర్లు బిగించేందుకు భూమి పూజ చేయడం కోసం కాంట్రాక్టర్లు యత్నిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు ఒక ఎత్తు అయితే యాచారం మండలంలో నగరంలోని చెత్తచెదారంతో విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి మరికొందరు వ్యాపారులు గోప్యంగా యత్నిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ఇటు గ్రీన్‌ఫార్మాసిటీ, మైనింగ్‌జోన్ వస్తే జనం బతకడం గగనమని విపక్షాల నాయకులు, ప్రజాప్రతినిధులు ఆందోళన చెందుతున్నారు. ఇటుక్రషర్లతో వాతావరణం కాలుష్యం కావడంతో పాటు బోర్‌బావులు పాడయ్యే ప్రమాదముందని రైతులు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు. గ్రీన్‌ఫార్మాకంపెనీతో జీరో పొల్యూషన్‌తో కంపెనీలు ఏర్పాటు చేయబోతున్నామని అధికార టీఆర్‌ఎస్ నాయకులు చెప్పడాన్ని యాచారం మండలంలో విపక్షాలు తప్పుపడు తున్నాయి. దేశంలో జీరో పొల్యూషన్‌తో ఫార్మాకంపెనీలు ఏర్పాటు చేశారా అంటూ విపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. జీరో పొల్యూషన్ ఉంటే సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో ఫార్మాకంపెనీ పెట్టవచ్చు కదా కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం జనాలను తప్పుదారి పట్టిస్తున్నాయని మేడిపల్లివాసులు నిప్పులు చెరుగుతున్నారు. ఫార్మాకంపెనీ కారణంగా భూగర్భజలం కలుషితమై వ్యవసాయరంగం కుంటుపడక తప్పదని రైతులు మండిపడుతున్నారు. నేడు యాదాద్రి, నల్లగొండ జిల్లాల్లో గల రసాయన కంపెనీలను ఎందుకు జీరో పొల్యూషన్ కంపెనీలుగా మార్చడం లేదని యాచారం మండల వాసులు ప్రశ్నిస్తున్నారు. ఫార్మాకంపెనీ వస్తే వాతావరణం విషతుల్యమై జనంతో పాటు పాడిపశువులు కూడా బతకలేవని, ఇక మైనింగ్‌జోన్ ఏర్పాటు చేస్తే బారీ పేలుళ్లతో పాటు క్రషర్ల నుంచి వెలువడే పొడి, దుమ్ముదూళీ పంట పొలాలపై పడి పంటలు పండక పంటలు నిలువునా ఎండిపోతాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఫార్మాకంపెనీ ఏర్పాటు అయితే బతకలేం



ఫార్మాకంపెనీ ఏర్పాటయితే భూమిలో నీళ్ల పాడవుతాయని అంటున్నారు. ఇప్పటికే లావునిపట్టా భూములు తీసుకుండ్రు, పొలం పోవడంతో ఏపని చేసి బతకాలో తోస్తలేదు. మందుల కంపెనీ వస్తే ఇక్కడ బతకలేం. పది మందికి లాభం కలిగించే కంపెనీలు పెట్టమని కోరుతున్నం.

- యాదయ్య, రైతు మేడిపల్లి

విషతుల్యమని తెలియక లేఖ ఇచ్చినా



ఇక్కడ మినివిమానాశ్రయం, రైల్వేస్టేషన్లు వస్తాయని ఆనాడు కొంత మంది అధికారులు తనను తప్పుదారి పట్టించడంతో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు పంచాయతీ తీర్మానం రాసి ఇచ్చిన మాట వాస్తవమే. ఇంత భారీ విషతుల్య కంపెనీ అని ముందు తెలిసి ఉంటే తీర్మానం లేఖ ఇవ్వకుండ ఉండేవాడిని.

- పాశ్చ్యబాష, మేడిపల్లి సర్పంచ్

ఆందోళన చేస్తాం



మైనింగ్‌జోన్, ఫార్మాసిటీల ఏర్పాటును అడ్డుకునేందుకు తమ పార్టీ రైతుల పక్షాన ఆందోళన చేస్తుంది. ఈ రెండింటి వల్ల రైతులు నష్టపోక తప్పదు. ఫార్మాకంపెనీ కారణంగా భూగర్భజలం పాడవుతుంది. తద్వారా వ్యవసాయరంగం కుంటుపడుతుంది. మైనింగ్‌జోన్ కారణంగా బోర్‌బావులు మూతపడే ప్రమాదముంది. ఆదాయం రాబట్టడం కోసం మైనింగ్ జోన్ ఏర్పాటుకు పూనుకోవడం ప్రభుత్వానికి తగని పని. రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేదిలేదు.

- కోదండరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్‌సెల్ చైర్మన్

మహేశ్వరం శంషాబాద్



ఉచిత కరెంట్ రైతులకు వరం

శంషాబాద్ రూరల్ : వ్యవసాయానికి 24గంటల ఉచిత కరెంట్ రైతులకు వరమని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండుఇస్తారి అన్నారు. సోమవారం సుల్తాన్‌పల్లిలో రైతులతో కలిసి ఆయన ఉచిత కరెంట్‌తో బోరు మోటార్లను ఆన్ చేశారు. కార్యక్రమంలో ఈశ్వరయ్య, కృష్ణ, వీరేశం, నర్సింహ్మా, యాదయ్య, పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు

మళ్లీ సర్వే చేయాలి



మాట్లాడుతున్న బొక్కా నర్సింహారెడ్డి

కందుకూరు : కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం పిలుపు మేరకు రెండు నెలలుగా అధికారులు చేపట్టిన ఓటర్‌లిస్టులో తప్పులు ఉన్నాయని, అధికారులు రెండో దఫా ఇంటింటికి వెళ్లి మరోసారి సర్వేలు నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహేశ్వరం, రాజేంద్రనగర్, ఎల్‌బీ నగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో ఇంటెన్సివ్ రివ్యూ సర్వే పేరుతో ఇంటింటికీ తిరుగకుండానే అధికారులు ఓటర్ నమోదులో పేర్లను తొలగించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సర్వేలో ఓటర్లు అందుబాటులో ఉన్నప్పటికి 5,40,304 ఓటర్లను తొలగించడం సరికాదన్నారు. మైనార్టీ ప్రాంతాల్లో తక్కువ ఓట్లను తొలగించి, హిందువుల ఓట్లను పెద్దఎత్తున తొలగించడం పట్ల టీఆర్ఎస్ ప్రభుత్వం ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకుడు బొక్క సత్యనారాయణరెడ్డి, పార్టీ మండల నాయకులు భూమిరెడ్డి, ఆగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతండాలో ఘనంగా

గంపజాతర



గంపజాతరలో పాల్గొన్న కృష్ణానాయక్

కందుకూరు : మండల పరిధిలోని పులిమామిడి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం పెద్దమ్మతండాలో సోమవారం గంపజాతర(చెట్లపండగ)ను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగకు ముందు ఆనవాయితీగా వెళ్తున్నట్లుగానే గ్రామస్థులు సమష్టిగా కలిసి గంపజాతర వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎస్ కృష్ణానాయక్, నాయకులు లచ్చానాయక్ తదితరులు పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డిని కలిసిన ఏనుగు జంగారెడ్డి



ఎమ్మెల్యే తీగలతో ఆపార్టీ నాయకులు



శుభాకాంక్షలు తెలుపుతున్న సరికొండ మల్లేష్



సబితారెడ్డి పుష్పగుచ్చాలు అందజేస్తున్న నేతలు

కందుకూరు : కొత్త సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో, మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కోరారు. సోమవారం నూతన సంవత్సరంను పురస్కరించుకొని మండల పరిదిలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధుల,పార్టీ నాయకులు, కార్యాకర్తలు ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల సహకారసంఘం చైర్మన్ సరికొండ మల్లేష్, పార్టీ జిల్లా నాయకుడు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పున్న బిక్షపతి, పొట్టి ఆనంద్, రాజేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మూల హన్మత్‌రెడ్డి,గోవర్ధన్‌నాయక్, అమ్జద్, కె.రామక్రిష్ణారెడ్డి, మండల క్రిష్ణ, పాండు, తదితరులు పాల్గొన్నారు.



అంబరాన్నంటిన సంబురాలు

రేంవత్‌రెడ్డిని కలిసిన నాయకులు

నూతన ఇయర్‌ను పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డిని సోమవారం ఆ పార్టీ జిల్లా పరిషత్ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో నగరంలో ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి, మాజీ రాష్ట్ర మంత్రి పి.సబితాఇంద్రారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెంకట్‌రాంరెడ్డి, రేవంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి రాములనాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా వేడుకలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండలపరిదిలోని పలు గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్నేహితులకు, బంధువులకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేశారు.

మహేశ్వరంలో..

మహేశ్వరం : కొత్త సంవత్సర వేడుకలు నియోజకవర్గ ప్రజలు సంబురంగా జరుపుకున్నారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు యువత కేరింతలతో విందు వినోదాలతో ఆనందంగా గడిపారు. ఇళ్ల ముందు మహిళలు రంగురంగు ముగ్గులను తీర్చి దిద్దారు. ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు.



లేమూరులో ముగ్గులు వేస్తున్న చిన్నారులు

సబితారెడ్డిని కలిసిన నాయకులు

నూతన సంవత్సరంలో నియోజకవర్గ రైతులు పాడిపంటలతో చల్లగా ఉండాలని ప్రజలందరు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని భగవంతున్ని వేడుకున్నట్లు మాజీ హోంమంత్రి పి. సబితాఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం సహకారసంఘం అధ్యక్షుడు పోతర్ల అంబయ్య యాదవ్ తదితర కాంగ్రెస్ నేతలు సోమవారం ఆమె నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధే లక్ష్యం

గడిచిన నాలుగేండ్ల కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి , సంక్షేమపథకాల అమలు నియోజకవర్గం అభివృద్ధిపై సోమవారం ఆంధ్రజ్యోతి తో తీగల మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా తెలంగాణ సర్కార్ కేవలం నాలుగేండ్ల లో ఎన్నో సంక్షేమపథకాలను చేపట్టిందన్నారు. నియోజకవర్గాన్ని అంచెలంచెలుగా అబివృద్ధి చేసి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు మహేశ్వరాన్ని ఆదర్శనియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో టీఆర్ఎస్‌ను ఎదురులేని శక్తిగా తయారు చేయనున్నట్లు అందుకోసం పార్టీ నాయకులు , కార్యకర్తలు సమిస్టిగా పని చేయాల్సిన అవసరముందని ఎమ్మెల్యే తీగల వివరించారు. 2018 నూతన సవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతున్ని కోరుకున్నట్లు తీగల స్పష్టం చేశారు.



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్ బక్కరత్నం

శంషాబాద్‌లో..

శంషాబాద్ : శంషాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆలయాలకు భక్తులు బారులు తీరి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

శంషాబాద్ రూరల్ : నూతన సంవత్సరాన్ని పురష్కరించుకుని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు తొండుపల్లి సర్పంచ్ బక్క రత్నం శాలువ కప్పి, పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్‌గౌడ్, నర్సింహ్మా, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాపడి పూజ



శంషాబాద్‌లో పడిపూజలో అయ్యప్పలు



కొత్తగూడ గ్రామంలో మహాపడి పూజ

శంషాబాద్ : మండలకేంద్రం శంషాబాద్‌లోని మహిళా మండలి ఆవరణలో సోమవారం టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్. గణేశ్‌గుప్తా గురుస్వామి మహాపడిపూజ జరిపించారు. కార్యక్రమం అయ్యప్పగురుస్వామిబాబు, సతీష్‌నాయర్‌గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజలో ఎమ్మెల్యే టీ. ప్రకాష్‌గౌడ్, టీడీపీ రాష్ట్ర కార్యకార్యదర్శి బుక్కావేణుగోపాల్, సర్పంచ్ ఆర్. సిద్దేశ్వర్, చంద్రరెడ్డి, వెంకటేష్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, వెంకటేష్, సుధాకర్, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

కొత్తగూడలో..

కందుకూరు : మండలపరిధిలోని కొత్తగూడలో సోమవారం అయ్యప్ప ఇరుముడి మహాపడి పూజను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం గ్రామంలోని రాజరాజేశ్వరి దేవాలయం ఆవరణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో స్వాములు ఇరుముడిలను కట్టుకొని శబరిమల యాత్రకు తరలివెళ్లారు. కార్యక్రమానికి సర్పంచ్ ఆర్ యాదయ్య, లక్ష్మయ్య, నర్సింహ్మారెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారమే బీఎంఎస్ లక్ష్యం'



మహేశ్వరంలో సమావేశమైన బిఎమ్ఎస్ సంఘం నాయకులు

మహేశ్వరం : ప్రభుత్వ , ప్రయివేటు రంగసంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడమే బిఎమ్ఎస్ లక్ష్యం అని ఆ సంఘం రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ ఎం.బాలస్వామి అన్నారు. సోమవారం మహేశ్వరం మండలకేంద్రంలో బిఎమ్ఎస్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ యాజమాన్యాలకు తొత్తుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. అనంతరం బిఎమ్ఎస్ మండల కమిటీని ఏర్పాటు చేసి వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నర్సింగ్‌రావు, రామారావు, వైస్ ప్రెసిడెంట్లుగా మల్లేశం, గిరి, మహేష్, సత్యం, కోశాధికారిగా కుశలయ్య, ప్రధానకార్యదర్శిగా జానకీరాం, జాయింట్‌సెక్రటరీలుగా కృష్ణ, పరమేష్, సురేష్, శివ, శివకుమార్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి నరేందర్, సంఘటనాకార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

షాద్‌నగర్



ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వీర్లపల్లి

కొత్తూరు : 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు షాద్‌నగర్ నియోజకవర్గ టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీర్లపల్లి శంకర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీర్లపల్లి తన అనుచరవర్గంతో కలిసి సోమవారం హైదరాబాద్‌కు తరలివెళ్లి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సీఎం సూచించినట్లు ఆయన తెలిపారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు


ఫరూఖ్‌నగర్ వెంకటేశ్వర ఆలయంలో


ఎలికట్ట భవానీ ఆలయంలో


పాపిరెడ్డిగూడ శ్రీనివాసపురం వెంకటేశ్వర ఆలయంలో

షాద్‌నగర్‌టౌన్ : 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ పట్టణ ప్రజలు ఆదివారం అర్ధరాత్రి వరకు సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సరంలో కుటుంబమంతా ఆనందంగా ఉండాలని ప్రార్థిస్తూ సోమవారం పట్టణంలోని పలు ఆలయాలు భక్తుల సందడితో కిటకిటలాడాయి. ఇందులో భాగంగా స్థానిక ఫరూఖ్‌నగర్ వెంకటేశ్వర ఆలయం, చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయం, శిరిడీసాయి ఆలయం, శివమారుతి గీతామందిరం, కన్యకాపరమేశ్వరి ఆలయాలతో పాటు పలు ఆలయాలకు ఉదయం నుంచే భక్తులు అత్యధిక సంఖ్యలో చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఫరూఖ్‌నగర్‌లో..

షాద్‌నగర్‌రూరల్ : ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట భవానీ మాత ఆలయంలో, రాయికల్ శివారులోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ప్రజలు పెద్దఎత్తున తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కొత్తూరులో..

కొత్తూరు : ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం మండల పరిధిలోని పలు దేవాలయాలకు ప్రజలు తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో సైతం కుల మతాలకు అతీతంగా ప్రజలు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

కేశంపేటలో..

కేశంపేట : ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేశంపేట మండలంలో ఆదివారం రాత్రి పెద్దఎత్తున సంబురాలు జరుపుకున్న ప్రజలు సోమవారం ఆలయాల్లో పూజలు చేశారు. కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ బిల్డింగ్ బ్లాక్స్ శ్రీనివాసపురం వెంకటేశ్వర ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకులు వంశీస్వామి, అర్చకులు శ్రీకాంత్‌లు గోత్రనామాలతో అర్చనలు చేశారు. అలాగే ఎక్లాస్‌ఖాన్‌పేట వెంకటేశ్వర ఆలయం, కాకునూరు మహాలింగేశ్వర ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు.

కొందుర్గులో..

కొందుర్గు : కొందుర్గు మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం మండల కేంద్రంలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయానికి, అలాగే మండల పరిధిలోని రామచంద్రాపురంలోని హనుమాన్ దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పోలీస్‌స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభం



కేశంపేట : కేశంపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు ఆగిన విషయాన్ని డిసెంబర్ 26న ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆగిపోయిన పోలీస్‌స్టేషన్ నిర్మాణ పనులు అనే శీర్షికతో వార్తాకథనం వెలువడింది. ఇందుకు స్పందించిన అధికారులు కాంట్రాక్టర్‌కు సూచించి పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకున్నారు. సోమవారం నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

కొత్త సంవత్సరంలో అందరూ సుఖంగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి


మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కొత్తూర్ : 2018 సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని మండల కేంద్రంలో సోమవారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డికి స్థానిక కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్, కర్రొళ్ళ సురేందర్, సిద్దూమాస్టర్, సోమ్లనాయక్, రమేష్, లతీఫ్, గోవింద్, శ్రీశైలం, రాజుయాదవ్, మల్లేష్‌లు ఉన్నారు.


దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి శంకర్‌రావు

దర్గాను దర్శించుకున్న మాజీ మంత్రి

కొత్తూర్ : మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులో గల హజరత్ జహంగీర్ పీర్ దర్గాను సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పి.శంకర్‌రావు దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శంకర్‌రావు దర్గాకు చేరుకోగానే ముజావర్లు ఆయనకు తలపాగా చుట్టి స్వాగతం పలికారు. అనంతరం శంకర్‌రావుతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ కలిసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మసూద్, అనూరాధ కృష్ణగౌడ్, జె.శ్రీను, ఎం.డీసద్దాం, జహీర్, రహీంలు పాల్గొన్నారు.

'పథకాలు సద్వినియోగం చేసుకోవాలి'

కొత్తూర్ : మండల పరిధిలోని శేరిగూడబద్రాయపల్లి గ్రామంలో గుడుంబా పునరావాసం కింద మహిళకు మంజూరైన కిరాణ దుకాణాన్ని సోమవారం స్థానిక సర్పంచ్ సత్యనారాయణ ప్రారంభించారు. గ్రామానికి చెందిన అంబటి అంజమ్మ గుడుంబా పునరావసం కింద ప్రభుత్వం 2లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోటప్ప, నాయకులు కుమార్, లక్ష్మణ్, అంబటి శేఖర్‌లు పాల్గొన్నారు.


కిరాణ దుకాణాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సత్యనారాయణ

తండా రోడ్లకు మహర్దశ

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్


దొంతికుంట తండా బీటీ రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్ : షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని లంబాడ తండా రోడ్లకు మహర్దశ వరించేలా బీటీ రోడ్లను వేయబోతున్నట్లు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వెల్లడించారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామ పరిధిలోని వెంకన్నగూడ తండాకు రెండు కోట్ల వ్యయంతో వేసే బీటీ రోడ్డు పనులను, వెలిజర్ల గ్రామంలో రూ.25లక్షల వ్యయంతో నిర్మించబోతున్న వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను, చౌలపల్లి గ్రామపంచాయతీలోని దొంతికుంట తండాకు రూ.2కోట్ల 20 లక్షల వ్యయంతో వేయబోతున్న బీటీ రోడ్డు పనులను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ రోడ్లతోపాటు తండా రోడ్లను బీటీ రోడ్లుగా మార్చడానికి నిధులు మంజూరు చేయించాలని తెలిపారు. రోడ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ప్రత్యేక నిధులు ఇస్తున్నారని గుర్తుచేశారు. రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా కాంట్రాక్టర్లు పటిష్టంగా నిర్మించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యురాలు అరుణ గోవింద్, సర్పంచులు పోలేపల్లి బాలామణి, ఖాజా ఇద్రీస్ అహ్మద్, భారతమ్మ, ఎంపీటీసీ సభ్యులు వి.నర్సింహారెడ్డి, సురేష్‌గౌడ్, సయ్యద్ ఖాలిద్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య, టీఆర్ఎస్ నాయకులు కందివనం సూర్యప్రకాశ్, పి.వెంకట్‌రాంరెడ్డి, లింగారం పెంటయ్య, యుగంధర్, ఎన్.రఘునాథ్‌యాదవ్, జమృద్‌ఖాన్, ప్రవీణ్‌యాదవ్, అసద్, వై.శ్రీనివాస్ యాదవ్, పాపయ్య యాదవ్, మహిపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జాంగారి రవిలు పాల్గొన్నారు.

పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గురుస్వామి సతీషన్‌నాయర్

షాద్‌నగర్‌టౌన్ : పద్మశాలి సంఘం షాద్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురుస్వామి సతీష్‌నాయర్ సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. అంతకుముందు మార్కండేయ స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ పద్మశాలీలు ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సంఘానికి చెందిన చిన్నయ్య, ఒగ్గ కిశోర్, దాస కృష్ణయ్య, బాల్‌రాజ్, రాములు, శ్రీనివాస్, అద్దెట్ల రాజు, నర్సింలు, కీర్తన, సరిత, పద్మ, పుష్పలత పాల్గొన్నారు.

27వ రోజుకు చేరిన రిలే దీక్షలు



షాద్‌నగర్‌అర్బన్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మాదాసి కురువలు నిర్వహిస్తున్న రిలే దీక్షలు సోమవారానికి 27వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ మాదాసి కురువల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో దర్గా వెంకటేష్, నవీన్, నర్సింలు, మహేందర్, లింగం, దయ్యాల నర్సింహులు, మల్లేషం, నిరంజన్, విష్ణు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం విజయవంతం



కొత్తూర్ : మండల పరిధిలోని శేరిగూడబద్రాయపల్లి గ్రామంలో సోమవారం పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలువేశారు. దాదాపు 400పశువులకు చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ కోటప్ప, నాయకులు కుమార్, లక్ష్మణ్, శేఖర్, రవి, సిబ్బంది నరేందర్‌గౌడ్, రవి, కృష్ణ, శ్రీధర్, రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

కొత్త సందడి

అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు || ప్రత్యేక పూజలతో కిటకిటలాడిన దేవాలయాలు



చిలుకూరు బాలాజీ ఆలయం వద్ద సెల్ఫీలు దిగుతున్న భక్తులు

చిలుకూరులో భక్తజన సందోహం

మొయినాబాద్: చిల్కూరు బాలాజీ దేవాలయం భక్త జనసందోహంగా మారింది. కొత్త సంవత్సరంలో స్వామివారిని కోరికలు కోరుకునేందుకు సోమవారం భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి బాలాజీని దర్శించుకున్నారు. ఓ పక్క భక్తుల గోవిందన నామస్మరణలు, మరో పక్క అన్నమయ కీర్తనలు. రామనామ సంకీర్తనలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. స్వామివారికి ఆదివారం తెల్లవారు జామున ప్రత్యేక పూజలు చేశారు, నక్షత్ర హారతి, కుంభహారతి, కర్పూర నీరాజనం హారతులతో పూజలు నిర్వహించారు. వేకువజామున 4 గంటలకే ఆలయంలో దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటలకు మహాద్వార దర్శనాలు కల్పించారు. భక్తుల రద్దీ మూలంగా ఆలయంలో నిత్యం నిర్వహించే 11,108 ప్రదక్షిణలు పూర్తిగా నిలిపివేశారు. రెండు క్యూలైన్లు ఏర్పాటు చేసి ఆలయ మండపం నుంచి మహాద్వార దర్శనం కల్పించారు. సోమవారం ఉదయం గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ చిలుకూరు బాలాజీని దర్శించుకున్నారు.

బారులుతీరిన భక్తులు..

కొత్త సంవత్సరం సందర్భంగా చిలుకూరు ఆలయానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. సోమవారం సాయంత్రం 4గంటల వరరు 80వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ఉంటారని ఆలయ అర్చకులు తెలిపారు. సాయంత్రం వరకు చాలామంది భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఆలయం మూసేవరకు భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ఆలయంలోని రెండు భారీకేడ్లు, బయట రెండు బారికేడ్లు నిండిపోయి ఆలయం బయట 2 కిలోమీటర్‌లకు పైగా క్యూలైన్ కొనసాగింది. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు గంటన్నర సమయం పట్టింది. బాలాజీ ఆలయం ప్రాంగణంలోని శివాలయంలో సుందరేశ్వర స్వామికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. శివాలయం పూజారి సురేష్‌శర్మ పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ వారు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడిపారు. రద్దీ పెరగటంతో ఆలయానికి 2 కిలోమిటర్ల దూరంలోని ఖాళీ స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు.

అన్నమయ కీర్తనలు...

బాలాజీ ఆలయ ప్రాంగణంలో గాయకుడు రవిరాజ్ బృందం వారు అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నమయ భక్తిగీతాల ఆలాపన కార్యక్రమం కొనసాగింది. గోవింద నామలతో పాటు అన్నమయ కీర్తనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. క్యూలైన్లలోని భక్తులు పాటకు గొంతు కలిపారు. గోవిందనామ స్మరణ చేసుకుంటూ ముందుకు కదిలారు.

భారీ బందోబస్తు..

ఆలయానికి భక్తుల తాకిడి పెరగడంతో శంషాబాద్ జోన్ డీసీపీ పద్మజారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొయినాబాద్ పోలీసులతో పాటు సైబరాబాద్ కమిషనర్ కార్యాలయం నుంచి అదనపు బలగాలను సైతం రప్పించారు. ట్రాఫిక్ పోలీసులు సైతం ఇక్కడ విధులు నిర్వహించారు. ఆలయంలోకి వెళ్లే దారిలో మెటల్ డిటెక్టర్‌లు ఏర్పాటు చేశారు. కొత్త సంవత్సరం రోజు బాలాజీ దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ, పోలీసులు రోడ్డుపై పలుచోట్ల బారికేడ్లు ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్‌ను ఆలయానికి కిలోమీటర్ దూరంలో మూడుచోట్ల ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ ఏసీపీ అశోక్‌కుమార్ బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్థానిక సీఐ సునీత ఉదయం నుంచి సాయంత్రం వరకు బందో బస్తులో ఉన్నారు వారితో పాటు నలుగురు సీఐలు, 14మంది ఎస్‌ఐలు, 27 మంది ఏఎస్సైలు, 154 మంది కానిస్టేబుళ్లు, 22మంది మహిళా పోలీసులు, 100 మంది వాలంటీర్లు బందోబస్తులో పాల్గొన్నారు. పార్కింగ్ స్థలాలు, భక్తుల రద్దీకి సంబంధించి ఆలయ మేనేజింగ్ కమిటీ కన్వీనర్ గోపాలకృష్ణస్వామి, అర్చకులు రంగరాజన్‌లు ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుంటూ దర్శనాలు కొనసాగించారు.



చిలుకూరు బాలాజీ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద చెట్టుకింద సేద తీరుతున్న భక్తులు



చిలుకూరు బాలాజీ దేవాలయంలో స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో నిలబడిన భక్తులు



వికారాబాద్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



చిలుకూరు బాలాజీ దేవాలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్త జన సందోహం



మేడ్చల్‌లో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్ల ముందు ముగ్గులు వేస్తున్న మహిళలు



కీసరగుట్టలో స్వామివారి దర్శనానికి క్యూలైన్లో నిల్చున్న భక్తులు



చిలుకూరు ఆలయంలో బారులు తీరిన భక్తులు



మేడ్చల్ అయ్యప్ప గుడిలో లక్ష దీపోత్సవం

కీసరగుట్టలో భక్తుల రద్దీ

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్ జిల్లా ప్రతినిధి): నూతన సంవత్సరం వేడుకలను మేడ్చల్ జిల్లా ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి వరకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. యువకులు బైక్‌లపై తిరిగుతూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ సందడి చేశారు ఉదయం నుంచే జిల్లా వ్యాప్తంగా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు, వాహనాలతో ఆలయాల ప్రాంగణమంతా కిక్కిరిసిపోయాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు చీర్యాలలోని లక్ష్మీనర్సింహస్వామి, శామీర్‌పేట్ సమీపంలోని రత్నాలయం, తదితర దేవాలయాల్లో భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కుటుంబ సమేతంగా పూజలు చేశారు. కీసరగుట్టలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయానికి లక్ష మంది వరకు భక్తులు తరలివచ్చారు. శామీర్‌పేట్ సమీపంలోని రత్నాలయం ఆలయానికి దాదాపు 50వేల మంది శ్రీవెంకటేశ్వరుడిని దర్శించుకున్నారు. నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో, అన్నీ శుభాలు కలగాలని భక్తులు పూజలు చేశారు. ఆదివారం రాత్రి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేవాలయాల్లోని పార్కుల్లో చిన్నారులు ఆటపాటలతో సందడి చేశారు.

అనంతగిరి ఆలయం కిటకిట..

అనంతగిరి: కొత్త సంవత్సరం రోజు సందర్భంగా అనంతగిరి, బుగ్గ రామలింగేశ్వర ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతగిరిలో కొలువైన అనంత పద్మనాభ స్వామిని ధర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు బారుతు తీరగా బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. అనంతగిరిలో ఎక్కడ చూసిన భక్తుల కోలాహలం కనిపించింది. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు పెద్ద సంఖ్యలో కనిపించారు. అదేవిదంగా స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరడంతో భక్తులకు రెండు గంటల సమయం పట్టింది. పుష్కరిణి, అనంతగిరి ఆలయ పరిసరాల్లో భక్తులు సేద దీరారు. గత సంవత్సరంతో పొల్చుకుంటే ఈ సంవత్సరం భక్తుల సంఖ్య భారీగా తగ్గింది. గత సంవత్సరం 40వేల మంది భక్తులు దర్శించుకోగా ఈ సంవత్సరం సుమారు ఎనిమిదినుండి 10వేల మంది దర్శించుకున్నారు. కాగా అనంతగిరిలో పర్యాటకులు డీజేలను పెట్టుకుని సినిమా పాటలతో నృత్యాలు చేశారు. అదేవిధంగా ఎక్కడ చూసిన వనభోజనాలు చేస్తూ పర్యాటకులు కనిపించారు.



వికారాబాద్ బుగ్గ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

Jitu Rai is associated with which sports?

General Awareness

1. The 105th Indian Science Congress (18-22 March 2018) will be held in…
1) Jammu 2) Mumbai 3) Mysore
4) Tirupati 5) Imphal

2. The 78th session of Indian History Congress (28-30 December 2017) was held in…
1) S.V.University, Tirupati
2) Osmania University, Hyderabad
3) Jadavpur University, Kolkata
4) Anna University, Chennai
5) None of the above

3. Who has won the World Rapid Chess Championship-2017 by defeating Russia's Vladimir Fedoseev in Riyadh, Saudi Arabia on December 28, 2017?
1) Magnus Carlsen
2) Vladimir Kramnik
3) Fabiano Caruana
4) Viswanathan Anand
5) None of the above

4. Who is the new President of Liberia?
1) Ellen Johnson Sirleaf
2) George Weah
3) Emmerson Mnangagwa
4) Muhammadu Buhari
5) Jacob Zuma

5. Who is the Deputy Chief Minister of Gujarat?
1) Manish Sisodia
2) Nirmal Kumar Singh
3) Sushil Kumar Modi
4) Keshav Prasad Maurya
5) Nitinbhai Patel

6. Name the founder and executive chairman of the world Economic Forum (WEF)?
1) Antonio Guterres
2) Jim Yong Kim
3) Christine Lagarde
4) Roberto Azevedo
5) Klaus Schwab

7. Which of the following state got the maximum compensation to make up for revenue loss on account of Goods and Service Tax (GST) implementation?
1) Andhra Pradesh 2) Telangana
3) Karnataka 4) Tamil Nadu 5) Kerala

8. Real Madrid player Cristiano Ronaldo has bagged the Globe Soccer's Best Player for the second year in a row. He hails from which country?
1) Switzerland 2) Argentina 3) Brazil
4) Portugal 5) Germany

9. Who has been named PETA's Person of the Year by animal rights organization People for Ethical Treatment of Animals?
1) Priyanka Chopra
2) Deepika Padukone
3) Anushka Sharma
4) Parineeti Chopra
5) None of the above

10. 25th National Children's Science Congress (27-31 December 2017) was held in…
1) Ahmedabad, Gujarat
2) Mumbai, Maharashtra
3) Jaipur, Rajasthan
4) Bhopal, Madhya Pradesh
5) None of the above

11. Who is the next Secretary General of Amnesty International and will succeed Salil Shetty, who currently serves as Secretary General since 2010?
1) Kumi Naidoo (South Africa)
2) Takehiko Nakao (Japan)
3) Jin Liqun (china)
4) K.V.Kamath (India)
5) None of the above

12. Who is the new President of the Indian Council of Cultural Relations (ICCR)?
1) Vinay Sahasrabuddhe
2) Banwarilal Purohit 3) Vajubhai Vala
4) P. Sathasivam 5) C.Vidyasagar Rao

13. Jitu Rai is associated with which sports?
1) Badminton 2) Hockey 3) Cricket
4) Tennis 5) None of the above

14. Which of the following countries is NOT a member countries of BIMSTEC?
1) India 2) Nepal 3) China
4) Myanmar 5) Bhutan

15. Who was appointed as Joint Secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
1) Bibek Debroy 2) Rajiv Kumar
3) N.K.Singh 4) Sumita Misra
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS



16. Which of the following country is the biggest producer, as well as the largest consumer and importer of pulses?
1) China 2) India 3) Brazil
4) Russia 5) None of the above

17. Who is Jai Ram Thakur?
1) The Chief Minister of Gujarat
2) The Chief Minister of Jharkhand
3) The Chief Minister of Haryana
4) The Chief Minister of Assam
5) The Chief Minister of Himachal Pradesh

18. Who is the author book "Age of Anger: A History of the Present"?
1) Salman Rushdie 2) Arundhati Roy
3) Vikram Seth 4) Pankaj Mishra
5) None of the above

19. Which of the following is NOT one of the official languages of United Nations?
1) English 2) Chinese 3) Hindi
4) French 5) Russian

20. In OPEC, E stands for…
1) Economic 2) Energy 3) Exporting
4) Essential 5) None of the above

21. Which country uses "Baht" as its currency?
1) Japan 2) Thailand 3) South Korea
4) Malaysia 5) None of the above

22. Which of the following is related to Chess?
1) ATP Rankings 2) FIFA Rankings
3) ICC Rankings 4) FIDE Rankings
5) None of the above

23. Who is Thomas Bach?
1) The President of ICC
2) The President of FIFA
3) The President of IOC
4) The President of FIH
5) The President of FIDE

24. Find the incorrect pair?
(International Organization and Head Quarters)
1) UNICEF : New York
2) UNESCO : Paris
3) UNCTAD : Geneva
4) UNEP : Nairobi
5) UNIDO : Brussels

25. The World Inequality Report 2018 published by
1) World Economic Forum
2) International Monetary Fund
3) World Bank Group
4) World Inequality Lab
5) None of the above

26. Who is the new Director General of Police of Andhra Pradesh?
1) J.V.Ramudu
2) N.Sambasiva Rao
3) Dr M.Malakondaiah
4) R.P.Thakur 5) None of the above

27. Keoladeo National Park is located in which state?
1) Gujarat 2) Rajasthan
3) Madhya Pradesh 4) Karnataka
5) None of these

28. Find the incorrect one?
1) National Doctors Day : July 1
2) National Teachers Day : September 5
3) National Engineers Day : September 15
4) National Farmers Day : December 23
5) National Voters Day : January 26

29. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000
4) 2001 5) None of these

30. Audrey Azoulay (France) is the Director General of …
1) United Nations Development Programme (UNDP)
2) United Nations Environment Programme (UNEP)
3) United Nations Childrens' Fund (UNICEF)
4) United Nations Industrial Development Organization (UNIDO)
5) United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO)

31. National Dairy Research Institute (NDRI) is located in which state?
1) Uttar Pradesh 2) Gujarat
3) Haryana 4) Madhya Pradesh
5) None of these

32. Which of the following is not a capital city of a country?
1) Buenos Aires 2) Rio de Janeiro
3) Santiago 4) Caracas 5) Havana

33. The world's tallest and longest glass bridge has opened in which country?
1) Russia 2) China 3) Japan
4) Brazil 5) None of the above

34. The National Association of Software and Services Companies (NASSCOM) is a trade association of Indian Information Technology(IT) and Business Process Outsourcing (BPO) industry. The Headquarters of NASSCOM is in…
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

35. Which of the following is NOT an Indian Private Sector Bank?
1) Yes Bank 2) Bandhan Bank
3) IDFC Bank
4) DBS Bank
5) DCB Bank



A.Ravi Prakash Reddy
Senior Faculty

36. Which state became the first state in the country to offer free power to farmers 24 hours a day?
1) Andhra Pradesh
2) Tamil Nadu
3) Kerala
4) Karnataka 5) Telangana

37. Which of the following organization published the 'Crime in India 2016' report?
1) Central Bureau of Investigation (CBI)
2) Central Industrial Security Force (CISF)
3) National Crime Records Bureau (NCRB)
4) National Investigation Agency (NIA)
5) None of the above

38. Jayant Rikhye is the CEO of…
1) HSBC India
2) Citigroup India
3) Standard Chartered India
4) BNP Paribas India
5) None of the above

39. The current member countries of World Trade Organization (WTO)?
1) 193 2) 189 3) 168 4) 164
5) None of these

40. Winter Olympic Games 2018 will be held in
1) Vancouver, Canada
2) Sochi, Russia
3) Pyeongchang, South Koprea
4) Tokyo, Japan
5) None of the above

Answers

1) 5	9) 3	17) 5	25) 4	33) 2
2) 3	10) 1	18) 4	26) 3	34) 1
3) 4	11) 1	19) 3	27) 2	35) 4
4) 2	12) 1	20) 3	28) 5	36) 5
5) 5	13) 5	21) 2	29) 1	37) 3
6) 5	14) 3	22) 4	30) 5	38) 1
7) 3	15) 4	23) 3	31) 3	39) 4
8) 4	16) 2	24) 5	32) 2	40) 3

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి

జనాభా సిద్ధాంతాలు - భారతదేశ జనాభా


సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్ సెంటర్, గుంటూరు.

జనాభాకు సంబంధించిన సిద్ధాంతాలపై చర్చ అతి పురాతనమైనది. ప్రాచీన తత్వవేత్తలైన కన్‌ఫ్యూషియస్, కౌటిల్యుడు, ప్లేటో, నవీన ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో కూడా తమ రచనల్లో జనాభా గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో 'అధిక జనాభా రాజకీయ, ఆర్థిక, సైనిక శక్తికి నాంది' అని పేర్కొన్నారు. కన్‌ఫ్యూషియస్ మాత్రం జనాభా, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఉండాలని సూచించారు. అతడే మొట్టమొదటిసారి Optimum Population ప్రస్తావన తెచ్చారు. ప్లేటో కూడా జనాభా పెరుగుదలపై నియంత్రణ ఉండాలని తెలిపారు. జనాభా సిద్ధాంతానికి ఒక పరిపూర్ణత తెచ్చింది మాత్రం థామస్ రాబర్ట్ మాల్థస్. ఆయన 1798లో Principle of Population అనే వ్యాసంలో జనాభా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి రెట్టింపు అవుతుందని, తద్వారా ఆహార భద్రత విషయంలో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాల్థస్ ప్రకారం జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంటే, ఆహార సరఫరా మాత్రం అంకశ్రేణిలో పెరుగుతుందని తద్వారా తీవ్రమైన కరువుకాటకాలు సంభవించడం ద్వారా జనాభా తగ్గి తిరిగి జనాభాకి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. ఆయన తన వ్యాసంలో జనాభా నియంత్రణకు బ్రహ్మచర్యం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వంటి పద్ధతులను సూచించాడు. తరవాతికాలంలో ఆర్థికవేత్తలు మాల్థస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్ ప్రకారం ఆర్థిక సమ పంపిణీ జరగకపోవడం వల్ల కరువుకాటకాలు ఉద్భవిస్తాయని, అధిక జనాభా వల్ల కాదని పేర్కొన్నారు. అయితే జె.ఎస్.మిల్, కీన్స్‌లు మాత్రం మాల్థస్‌ను సమర్థించారు.

Demographic Transition Theory

ఈ పదాన్ని మొదటిసారిగా వారిన్ థామ్సన్, ఫ్రాంక్ నోట్‌స్టిన్ ప్రయోగించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశంలో జనాభా మొదటి దశలో జనన, మరణ రేటు అధికంగా ఉండి జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉంటుంది. రెండో దశలో జననరేటు పెరుగుతున్నప్పటికీ వైద్య రంగంలో వస్తున్న మార్పుల వల్ల మరణాల రేటు తగ్గుతుంది. దీంతో జనాభా విస్ఫోటనం జరుగుతుంది. మూడో దశలో అక్షరాస్యులైన జనాభా పెరుగుదల వల్ల



జనన రేటు కూడా తగ్గుతుంది. దీంతో జనాభా వృద్ధిరేటు ఒక సమతౌల్యం పొందుతుంది.

భారతదేశ జనాభా

జనాభపరంగా భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది 2016-17 అంచనాల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 132 కోట్లు. 2016 అంచనాల ప్రకారం భారతదేశంలో జననరేటు 19.3 కాగా, మరణరేటు 7.3, 2009 అంచనాల ప్రకారం ఆయుర్దాయం 68.89 సంవత్సరాలు, ఇందులో పురుషుల ఆయుర్దాయం సగటున 67.46 సంవత్సరాలు, మహిళల్లో 72.61 సంవత్సరాలు. 2016 అంచనాల ప్రకారం శిశు మరణరేటు ప్రతి వెయ్యి జననాల్లో 41 మరణాలుగా నమోదయ్యాయి. 2009 అంచనాల ప్రకారం 63.6% జనాభా 15-64 సంవత్సరాల మధ్య వయసున్నవారు. 1998లో భారత జనాభా 100 కోట్లకు చేరుకుంది. కొన్ని అంచనాల ప్రకారం 2022 నాటికి భారత్ జనాభాలో చైనాను మించవచ్చు. 2050 నాటికి భారతదేశ జనాభా 170 కోట్లకు చేరవచ్చు. 2020 నాటికి సగటు భారతీయుడి వయసు 29 సంవత్సరాలని అంచనా. అదే చైనాలో 37, జపాన్‌లో 48 సంవత్సరాలు.

భారతదేశ జన గణన

1871 నుంచి ప్రారంభించి 2011 మధ్య 15 సార్లు భారతదేశంలో జన గణన నిర్వహించారు. దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Registrar General and Census Commissioner నిర్వహిస్తుంది. ఇందుకోసం Census of India చట్టం చేశారు. 1921 సంవత్సరాన్ని భారతదేశ జనాభా లెక్కల్లో 'The year of great divide' అంటారు. ఆ సంవత్సరంలోనే మొదటిగా మరణాల రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు విస్ఫోటన స్థాయికి చేరుకుంది. 1961-81 మధ్య భారతదేశ జనాభా వృద్ధి రేటు అత్యధికంగా సంవత్సరానికి 2.2%గా నమోదయింది. 2011 జన గణనలో మొదటిసారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జన గణనకు సుమారుగా రూ.2200 కోట్లు ఖర్చు అయింది. 1931 తరవాత మొదటిసారి 2011 జనగణనలో కుల ప్రస్తావన చోటు చేసుకుంది. 2011 గణనలో మొదటిసారి హిజ్రాలను కూడా గణించారు. భారత్‌లో 68.84% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో, మిగిలినవారు పట్టణాల్లో నివసిస్తున్నారు. మతపరమైన గణాంకాన్ని పరిశీలిస్తే హిందువులు 79.80%, ముస్లింలు 14.23%, క్రైస్తవులు 2.30% ఉన్నారు. 2011లోనే మొదటిసారి ఏ మతం కాదు అనే ఒకకొత్త అంశాన్ని చేర్చారు.

- భారతదేశ అక్షరాస్యత - 74.04%
- పురుషుల అక్షరాస్యత శాతం - 82.14%
- మహిళల అక్షరాస్యత శాతం - 65.46%
- అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ
- అక్షరాస్యతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్
- అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం - ఉత్తరప్రదేశ్
- అత్యల్ప జనాభా కలిగిన రాష్ట్రం - సిక్కిం
- భారతదేశ జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటర్‌కు - 382 మంది.
- జనసాంద్రతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్(చదరపు కిలోమీటర్‌కు 1102 మంది)
- జనసాంద్రతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్ (చదరపు కి.మీటర్‌కు 17 మంది)
- లింగ నిష్పత్తి - ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ(ప్రతి 1000 మంది పురుషులకు 1084 మంది స్త్రీలు), చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - హర్యాన(ప్రతి 1000 మంది పురుషులకు 879 మంది స్త్రీలు)

టిఆర్‌టి - 2017

పర్స్‌పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు


తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

ఈశ్వరీభాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

కమిటీ ముఖ్య సిఫారసులు

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌళిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ధృడంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్‌సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

కమిటీ ముఖ్య సిఫారసులు

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..

1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)

సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

- 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.
- ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యాయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

- ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.
- ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది ధృడంగా ఉండకూడదు.
- ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్లు మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

- వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషన్ సర్వేలను చేపట్టాలి.
- మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలలో డబుల్ షిఫ్ట్‌లను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.
- 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి
- +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి
- ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగవకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.

తేట తెలుగు

కనికరం = దయ

జిత్తు = మాయ

అర్కుడు = సూర్యుడు

మదం = గర్వం

పదవృత్తం

పదాల ఆధారంగా వృత్తాన్ని తెలుగులో పూరించండి

1.మురళి 4. క్షామం

2. నివాసం 5. తటాకం

3. అప్పు 6. భారం

వు

పద్యం

తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్విజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినుర వేమ

భావం: ఎదుటివారిలో తప్పులు వెతికేవారు కోకొల్లలు. కానీ వారు తమ తప్పును మాత్రం గ్రహించలేరు.

చుక్కలు కలపండి





అది అంతు చిక్కని రహస్యం. ఆ బావిలో నుంచి నీరు ఊటలా వస్తూనే ఉంటుంది. ఆ నీటిని కొలిస్తే సెకనుకు 640 లీటర్ల నీరు ఉబికి వస్తున్నట్లుగా తేలింది. జాకబ్స్ వెల్‌గా పిలిచే ఈ బావి టెక్సాస్‌లో ఉంది.

ఆ బావి... ఓ రహస్యం

ఆ బావి ఉండేది నాలుగు మీటర్ల వ్యాసార్థమే. అయితే ఏం? అందులో నుంచి నిమిషానికి కొన్ని వేల గ్యాలన్ల నీరు బయటకు వస్తూనే ఉంటుంది. ఇందులో నీరు స్వచ్ఛంగా, చల్లగా ఉంటుంది. థ్రిల్‌ను కోరుకునే వారు ఇక్కడికి వచ్చి డైవింగ్ చేస్తుంటారు. సూర్యకిరణాలు పడుతున్నప్పుడు బావిలో నీరు స్వచ్ఛంగా మెరిసిపోతూ ఉంటుంది. ఈ బావిని 1850లో గుర్తించారు. ఇప్పుడిది ప్రముఖ పర్యాటక ప్రదేశంగా పేరొందింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇక్కడ ఈత కొట్టడానికి వస్తుంటారు.



గుహల్లో మర్మం

బావి లోతెంత? నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఈ రహస్యాలను ఛేదించాలని కొంత మంది గజ ఈతగాళ్లు(డైవర్లు) ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నంలో వాళ్ల ప్రాణాలు కోల్పోయారు. రహస్యం మాత్రం వీడలేదు. ఇప్పటి వరకు ఆ రహస్యం ఛేదించే క్రమంలో ఎనిమిది మంది డైవర్లు చనిపోయారు. కొంత మంది డైవర్లు ఈ బావి అడుగు భాగంలో నాలుగు గుహలున్నట్లు గుర్తించారు. మూడు గుహల్లోకి డైవర్లు వెళ్లి రాగలిగారు. నాలుగో గుహ మాత్రం చాలా ఇరుకుగా ఉన్నట్లు గుర్తించారు. సున్నపురాళ్లతో ఈ గుహ చాలా అందంగా ఉంటుందట. అందుకే ఈ ఛాంబర్‌ను 'వర్జిన్ కేవ్'గా పిలుస్తున్నారు. ఈ బావిలో దూకితే ఏదో స్ప్రింగ్ నెట్టినట్టుగా పైకి నెట్టబడుతారట. బావిలో దూకినా రెండు అడుగులకు మించి లోపలకు వెళ్లలేరట. నీటి ఒత్తిడి అలా ఉంటుందట.



నీళ్లు ఆగిపోయాయి!

జాకబ్స్ వెల్‌లో నుంచి నీటి ప్రవాహం ఒకసారి ఆగిపోయిందట. మొదటిసారి 2000 సంవత్సరంలో నీళ్లు రావడం నిలిచిపోయిందట. దీన్ని వేకప్ కాల్‌గా పర్యావరణ వేత్తలు అభివర్ణించారు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించకపోతే నీటి కొరత ఏర్పడుతుందనే దానికి ఇది సూచనగా భావించారు. మళ్లీ 2008లో ఒకసారి వాటర్ ఫ్లో ఆగిపోయింది. జాకబ్స్ వెల్ వంటి సున్నితమైన పర్యావరణ హితమైన ప్రదేశాలను భావితరాల కోసం సంరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. sent ▶ ....
2. stew ▶ ....
3. seat ▶ ....
4. ster ▶ ....
5. tvse ▶ ....

సామెతలు

అత్తమీద కోపం దుత్త మీద చూపినట్లు!

విత్తు ఒకటేస్తే చెట్టు ఒకటి మొలుస్తుందా!

దారి కనుక్కోండి



చెప్పగలరా?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటి మూడు అక్షరాలు కలిపితే కళ అని అర్థం, అలా 2,1,3- ఎలుక, 5,3,1,2- నక్షత్రం, 5,4,6- కూర్చోండి అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తిమంతులే అవుతారు.

- స్వామి వివేకానంద



పొడుపు కథలు


తోకలేని పిట్ట తొంభై ఆమడలు తిరిగింది.

ఇల్లంతా తిరిగి మూలన కూర్చుంటుంది. ఏమిటది?

నోరు తిరుగుతోందా?

Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.

కింది బొమ్మలోని ఐదు తేడాలను గుర్తించండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. nest 2. west 3. east 4. rest 5. vest

పదవృత్తం : 1.వేణువు 2. నెలవు 3. అరువు 4. కరవు 5. చెరువు 6. బరువు

చెప్పగలరా? : ARTIST

పొడుపు కథలు : ఉత్తరం, చీపురు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR INORBIT MALL 10.00,1.05,4.10,7.15,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR CENTRAL MALL 10.05,1.25,4.20,7.55,10.50
PVR FORUM MALL 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
Cinemas AMEERPET 11.30,1.30,7.45,10.45
Cinemas SHAMEERPET 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis SUCHITRA 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis ATTAPUR 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

ASIAN CINEPRIDE మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN RADHIKA 10.45,1.40,7.35,10.15
ASIAN SHIVA GANGA ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15

BVK MULTIPLEX 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్

రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్

ఖమ్మం

వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ

వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి

సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

PRASADS 10.00,3.30,8.40,11.15	Cinemas AMEERPET 11.15,8.00,10.40	T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00	Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
PVR INORBIT MALL 10.40,5.25,8.10,10.50	Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 1.30,7.30	ASIAN CINE SQUARE UPPAL 10.45,1.50,4.50,7.40,10.40	TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
PVR బంజారాహిల్స్ - 1.50,10.50	Cinépolis KUKATPALLY ఎ/సి - 11.10,4.50,10.30	ASIAN CINEPRIDE 11.30,2.45,6.30,9.45	BVK MULTIPLEX 11.00,1.45,7.45,10.00
PVR CENTRAL MALL పంజాగుట్ట - 11.00,7.40,10.30	Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30	ASIAN MULTIPLEX KUKATPALLY - 11.00,1.50,4.50,7.40	ASIAN SHAH SHAHENSHAH చింతల్ ఎ/సి - 6.30PM
PVR FROUM MALL 10.15,1.35,4.25,8.00,10.50	Cinépolis ATTAPUR 10.30,1.20,3.40,7.15	ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40	ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
INOX ఎ/సి - 2.00,5.20,10.30	Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30	ASIAN RADHIKA కాప్రా - 1.50,4.45,7.45	GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
INOX కాచిగూడ - 1.15,7.20	MIRAJ ఎ/సి - 10.45,4.15,11.00	ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 9.00	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం

శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్

మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్

నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్

వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ

తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్

నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్

సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి

శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్

పూర్ణిమ - రాయ్‌చూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

ASIAN LAXMI KALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30

PVR FROUM MALL ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 11.00 AM

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00

ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.30 AM

వెంకటరామ 70 ఎ/సి - వరంగల్

సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం

శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్

తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట

శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ

SBK FILM CORPORATION 9550819036 / 9866177475

కడ్తాల ఉన్నత పాఠశాలలో
అదనపు గదుల నిర్మాణం

కడ్తాల్ : కడ్తాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పాఠశాలలో గదుల కొరతతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ఆర్ఎంఎస్ఏ పథకం కింద రూ.42 లక్షలు మంజూరు చేసింది. దీంతో ఆరుగదుల నిర్మాణ పనులను చేపట్టారు. ఇప్పటికే మూడు గదుల నిర్మాణం పనులు పూర్తయ్యాయి. మరో మూడింటి పనులు చురుకుగా సాగుతున్నాయి. నెల రోజుల్లో నిర్మాణం పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఎంపీడీఓ వెంకట్రాములు, ఏఈ కృష్ణయ్యల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. కాగా, నిధులు సకాలంలో విడుదల కాక పనుల్లో కొంత ఆలస్యం జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వెంటనే విడుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు.

న్యూ ఇయర్ జోష్

● సైబరాబాద్, హైదరాబాద్ పరిధిలో...

'జీరో యాక్సిడెంట్స్.. జీరో డెత్'గా వేడుకలు

● ఫలించిన పోలీసుల వ్యూహం...

హైదరాబాద్ సిటీ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతర సంవత్సర వేడుకలను ఆదివారం రాత్రి 9గంటల నుంచి సోమవారం తెల్లవారుజామున ఒంటి గంట వరకు నగరవాసులు ఘనంగా జరుపుకొన్నారు. చిన్న చిన్న సంఘటనలు మినహా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించంలో పోలీసులు సక్సెస్ అయ్యారు. గత ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జీరో యాక్సిడెంట్స్.. జీరో డెత్ లక్ష్యంగా వేడుకలు జరిగేలా చూడాలన్న పోలీసుల వ్యూహం కొంత వరకు ఫలించింది. దీంతో పోలీసులు కొత్త సంవత్సరం మొదటి రోజే సక్సెస్ సాధించారు.

సమన్వయంతో పనిచేసిన పోలీసులు..

మూడు కమిషనరేట్ల పరిధిలోని పోలీసులు సమన్వయంతో పనిచేసి న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరిగేలా భద్రతను పర్యవేక్షించారు. వేడుకలు జరుగుతున్న ప్రదేశాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక పోలీస్ బృందాలు ఎప్పటికప్పుడు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించాయి. కాలనీల్లో అల్లర్లు, గొడవలు జరగకుండా పోలీసులు గస్తీ నిర్వహించారు. సైబరాబాద్ పరిధిలో ప్రజలు న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకొనేలా చూడాలని.. భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడానికి కమిషనర్ సందీప్ శాండిల్య 120 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. రాచకొండ పరిధిలో సీపీ మహేష్ భగవత్ 150 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పరిధిలో 50 ప్రత్యేక బృందాలు భద్రతా చర్యలు చేపట్టారు.

సైబరాబాద్, హైదరాబాద్‌లలో 'జీరో యాక్సిడెంట్..జీరో డెత్'

న్యూ ఇయర్ వేడుకలు జీరో యాక్సిడెంట్.. జీరో డెత్ డేగా జరిగేలా చూడాలన్న పోలీస్ ఉన్నతాధికారుల లక్ష్యం హైదరాబాద్, సైబరాబాద్ పరిధుల్లో నెరవేరింది. హైదరాబాద్ పరిధిలో రాత్రి 11 నుంచి తెల్లవారుజాము 3గంటల వరకు నుంచి అన్ని ఫ్లై ఓవర్స్‌పై రాకపోకలను ట్రాఫిక్ పోలాసులు నిలిపివేశారు. సైబరాబాద్ పరిధిలో రాత్రి 9నుంచి సోమవారం తెల్లవారుజాము 3గంటల వరకు, రాచకొండ పరిధిలో రాత్రి 9 నుంచి తెల్లవారుజాము 5గంటల వరకు అన్ని ఫ్లై ఓవర్స్, ఓఆర్ఆర్‌పై వాహనాలను అనుమతించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. యాక్సిడెంట్స్ స్పాట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో గమనించి అక్కడ సిబ్బందిని ఏర్పాటు చేశారు. వాహనాలు నిదానంగా వెళ్లేలా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. రేడియం స్టిక్కర్లు, లేజర్ స్పీడ్‌గన్స్ ఏర్పాటు చేశారు. వేడుకలు జరుగుతున్న పబ్బులు, క్లబ్‌లు, రిసార్ట్సు, హోటళ్ల యజమానులకు ముందుగానే అన్ని రకాల జాగ్రత్తలు తీసుకునే విధంగా పోలీస్ ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేయడంతో వేడుకలు సజావుగా జరిగాయి. దీంతో పోలీసుల వ్యూహం ఫలించి లక్ష్యం నెరవేరింది. హైదరాబాద్ సీపీ వీవీ శ్రీనివాసరావు, సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్య, రాచకొండ సీపీ మహేష్ భగవత్ ఎప్పటికప్పుడు డీసీపీ, ఏసీపీలతో మాట్లాడుతూ.. భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రాచకొండ పరిధిలో 5 ప్రమాదాలు.. ఇద్దరు మృతి

న్యూ ఇయర్ వేడుకల అనంతరం రాచకొండపరిధిలో సోమవారం తెల్లవారుజామున ఐదు రహదారి ప్రమాదాలు జరిగాయి. వాటిలో రెండు చిన్న ప్రమాదాలు కాగా.. మిగిలిన మూడు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులు మరణించారు.

మల్కాజ్‌గిరి జోన్‌లోని ఘట్కేసర్, కీసరలో జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. ఆదివారం రాత్రి 7గంటల సమయంలో ఘట్కేసర్ మండలం నారపల్లికి చెందిన సాయిచరణ్, తన స్నేహితుడు, బావతో కలిసి ప్రతాపసింగారం నుంచి మోటారు బైక్‌పై నారపల్లి వస్తుండగా మార్గ మధ్యంలో బైక్ అదుపుతప్పి కిందపడిపోయారు. వాహనం నడుపుతున్న సాయిచరణ్(19) తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతన్ని ఉప్పల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

చెట్టును ఢీకొని..

కీసరకు చెందిన వల్లపు రాజు అనే కార్మికుడు తెల్లవారుజామున అక్కిరెడ్డిపల్లి నుంచి కీసరకు వస్తుండగా.. పెద్దమ్మ చెరువు వద్ద బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. పెట్రోలింగ్ పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

రెండు కార్లు ఢీకొని..

యాదాద్రి భువనగిరి డివిజన్ బీబీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన గుమ్మడి సంజీవ(40) అక్కడికక్కడే మృతి చెందాడు. వీటితో మరో రెండు చిన్న చిన్న ప్రమాదాలు జరిగినట్లు రాచకొండ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ దివ్యచరణ్‌రావు పేర్కొన్నారు. ఈ ఘటనలు మినహా మిగిలిన అన్ని చోట్లా ఎలాంటి ఇబ్బందులు లేకుండా న్యూ ఇయర్ వేడుకలు జరిగాయి.

డ్రంకెన్ డ్రైవ్‌లో మందుబాబుల జోరు

● అత్యధికంగా చిక్కిన వాహనదారులు

● మూడు కమిషనరేట్లలో 2400కి పైగా కేసులు

హైదరాబాద్ సిటీ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు తమ ప్రతాపాన్ని ప్రదర్శించారు. తప్పు చేసిన వారికి ఊచలు లెక్కించేలా చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. తాగి వాహనాలు నడపరాదంటూ వారం రోజులుగా అవగాహన కల్పించినప్పటికీ మందుబాబులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరించగా... అడుగడుగునా ప్రత్యేక నిఘా పెట్టిన ట్రాఫిక్ పోలీసులు వారికి తమదైన శైలిలో సమాధానమిచ్చారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధులో ఉన్నతాధికారుల సమక్షంలో జరిగిన డ్రంకెన్ డ్రైవ్‌లో భారీ సంఖ్యలో మందుబాబులు చిక్కారు. హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ వి.రవీందర్, తెలుగుతల్లి ఫ్లైఓవర్ వద్ద విధులు నిర్వహిస్తూ వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న డ్రైవ్‌ను పర్యవేక్షించారు. సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ డీసీపీ ఏఆర్ శ్రీనివాస్, మాదాపూర్ వద్ద డ్రంకెన్ డ్రైవ్‌లో పాల్గొని ఇతర ప్రాంతాల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. రాచకొండ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ దివ్యచరణ్‌రావు ఎల్‌బీనగర్ నుంచి పరిధిలో డ్రంకెన్ డ్రైవ్‌ను పర్యవేక్షించారు.

హైదరాబాద్‌లో 1,477 కేసులు..

న్యూ ఇయర్ వేడుకలు నగరవాసులు ఘనంగా జరుపుకున్నప్పటికీ... మందుబాబులు మాత్రం పోలీసుల హెచ్చరికలను పెడచెవిన పెట్టారు. తాగి వాహనాలు నడపరాదని పోలీసులు ఎంతగా చెప్పినప్పటికీ మందుబాబులకు ఆ మాటలు ఎక్కలేదు. ధీమాగా తాగి రోడ్డుపైకి వచ్చి అడ్డంగా బుక్కయ్యారు. 105 ప్రత్యేక బృందాలతో నగరంలోని ప్రధాన కూడళ్లలో చెకింగ్‌లు చేసి మొత్తం 22,500 వాహనాలు తనిఖీలు చేయగా, 1,477 మంది మద్యం తాగి పోలీసులకు చిక్కారు. వారి వాహనాలను (1477 వాహనాలు) సీజ్ చేశారు. 1139 ద్విచక్ర, 73 ఆటోలు, 235 కార్లు, 10 ఇతర వాహనాలున్నాయి. వారికి వేర్వేరు తేదీలు ఇచ్చి కోర్టులో హాజరు పరచనున్నారు. డ్రంకెన్ డ్రైవ్‌లో చిక్కిన వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశముందని ట్రాఫిక్ కమిషనర్ రవీందర్ తెలిపారు. ఒక రోజు నుంచి 10రోజుల వరకు కూడా శిక్షలు పడతాయన్నారు. మోతాదుకు మించి వాహనాలు నడిపిన వారిపైనే చర్యలు తీసుకున్నామని.. జరిమానా, శిక్షలతో పాటు వారి పాయింట్లను పరిశీలించి భవిష్యత్తులో లైసెన్సులు కోల్పోవడం... వారి పాస్‌పోర్టు తనిఖీ సమయాల్లో, ఉద్యోగ విచారణ సమయాల్లో ఈ పాయింట్లు నష్ట పరుస్తాయన్న విషయాన్ని కూడా ఆయన వివరించారు. రాత్రి 10 గంటల నుంచి తెల్లవారు జాము 3 వరకు చెకింగ్‌లు చేశామన్నారు.

సైబరాబాద్ పరిధిలో 582 కేసులు..

సైబరాబాద్ పరిధిలో చేపట్టిన డ్రంకెన్ డ్రైవ్‌లో మొత్తం 582 కేసులు నమోదు చేసినట్లు డీసీపీ ఏఆర్ శ్రీనివాస్ తెలిపారు. రాత్రి 10గంటల నుంచి తెల్లవారుజాము 3.40 గంటల వరకు ట్రాఫిక్ చెకింగ్‌లు నిర్వహించారు. పోలీసులు బ్రీత్ అనలైజర్ల ద్వారా చెకింగ్‌లు నిర్వహించారు. వారికి సంబంధించిన 582 వాహనాలను సంబంధిత పోలీస్‌స్టేషన్లకు తరలించి.. కోర్టుకు జరిమానా చెల్లించి.. లేదా జైలుశిక్ష అనుభవించి వాహనాలను తీసుకెళ్లాల్సి ఉంటుంది.

నమోదైన కేసులు జోన్ల వారీగా....

డివిజన్	కేసులు
మాదాపూర్	80
మియాపూర్	76
కూకట్‌పల్లి	116
బాలానగర్	52
జీడిమెట్ల	52
అల్వాల్	62
రాజేంద్రనగర్	103
ఎయిర్‌పోర్టు	41
మొత్తం:	**582**

రాచకొండ పరిధిలో 234 కేసులు..

రాచకొండ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 234 మందిపై కేసులు నమోదు చేసి వారి వాహనాలను సీజ్ చేసినట్టు ట్రాఫిక్ అదనపు డీసీపీ దివ్యచరణ్‌రావు తెలిపారు. తాగిన మోతాదుకు అనుగుణంగా కేసులతో పాటు జరిమానాలు, జైలు శిక్షలు ఉంటాయన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లు ఉంటాయి: రవీందర్

న్యూ ఇయర్ సందర్భంగా చేపట్టిన డ్రంకెన్‌డ్రైవ్ ఒక్క రోజుతో అయిపోలేదని... డ్రైవ్‌లు నిరంతరాయంగా నిర్వహిస్తుంటామని హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ వి.రవీందర్ అన్నారు. ఇటీవల కాలంలో ఇంత పెద్ద ఎత్తున మందుబాబులు ఒక్కరాత్రిలో చిక్కడం ఇదే మొదటి సారి అని ఆయన అన్నారు. అవగాహన కల్పించినప్పటికీ... ప్రజలు పూర్తిగా చైతన్యవంతులు కావడం లేదన్నారు. ఇక ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకొస్తామని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలతో రోడ్లపై రావడం ప్రాణాలతో చెలగాటమన్నారు. తప్ప తాగి తప్పు చేస్తున్న వాహనదారుడితో పాటు ఎలాంటి తప్పు చేయని ఇతర వాహనదారుడు లేదా పాదచారులు వారి బారినపడి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇలాంటి మందుబాబులపై భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవన్నారు.



ట్రాఫిక్ కమిషనర్ రవీందర్

రాచకొండ పరిధిలో డివిజన్ల వారీగా డ్రంకెన్ డ్రైవ్‌లో చిక్కినవారు...

డివిజన్	కేసులు
ఎల్‌బీనగర్	26
వనస్థలిపురం	41
ఉప్పల్	52
మల్కాజిగిరి	37
కుషాయిగూడ	21
భువనగిరి	23
చౌటుప్పల్	34
మొత్తం:	**234**

చదవలేనని విద్యార్థిని ఆత్మహత్య

తాండూరు రూరల్ : సరిగా చదవలేకపోతున్నానని, తాను కళాశాలకు వెళ్లనని విద్యార్థిని బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. విద్యార్థిని అదృశ్యమైన మూడు రోజుల తర్వాత బావిలో శవమై తేలింది. ఇందుకు సంబంధించి కరన్‌కోట్ ఎస్ఐ రాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. తాండూరు మండలం ఉద్దండాపూర్ గ్రామానికి చెందిన శంకర్, అన్నుబాయి దంపతులకు కార్తిక్, శ్రీలక్ష్మీ (17)లు సంతానం. తండ్రి శంకర్ హైదరాబాద్‌కు తల్లి అన్నుబాయి ముంబయికి బతుకుదెరువు కోసమని వెళ్లారు. కార్తిక్, శ్రీలక్ష్మీలు నానమ్మ చాంది నిబాయి వద్ద ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు. శ్రీలక్ష్మీ తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ మొదటి సంవత్సరం చదువుతుంది. ఉద్దండాపూర్ నుంచి తాండూరు కళాశాలకు రోజూ ఆర్టీసీ బస్సులో వచ్చి వెళ్తుంటుంది. శ్రీలక్ష్మీ కొన్నాళ్లుగా సరిగా చదవలేకపోతున్నానని, కాలేజీకి వెళ్లనని నాన్నమ్మతో కొన్నాళ్లుగా చెబుతూ వస్తుంది. కాలేజీకి వెళ్లి చదువుకోవాలని, నాన్నమ్మ శ్రీలక్ష్మీని బెదిరించింది. కాలేజీ మానేస్తానంటే ఒప్పుకోలేదు. దీంతో మనస్థాపం చెందిన ఆమె డిసెంబర్ 29న ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. అప్పటినుంచి బంధువులు, ఇతరుల వద్ద శ్రీలక్ష్మీ కోసం ఆరా తీశారు. తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించారు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు ఆదివారం గ్రామానికి చేరుకుని వెతికారు. ఎక్కడ కూడా సమాచారం లభించలేదు. తీరా సోమవారం ఉదయం ఉద్దండాపూర్ గ్రామ శివారులోని ఉద్దండాపూర్-మైసమ్మ గడ్డ మధ్య ఉన్న మాలకాశప్ప బావిలో శవమై కనిపించింది. పశువుల కాపరులు గుర్తించి గ్రామస్థులకు సమాచారం అందించడంతో సర్పంచ్ శివరాజ్ ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లి శవాన్ని పరిశీలించారు. గ్రామానికి చెందిన శ్రీలక్ష్మీగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.



బావిలో తేలాడుతున్న మృతదేహం

పల్లెపల్లెకు తెలుగుదేశం

పరిశీలకుల నియామకం

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18 నుంచి నిర్వహించే పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకుగాను 17 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులను టీడీపీ-టీఎస్ అధ్యక్షుడు ఎల్.రమణ నియమించారని పార్టీ కార్యక్రమాల కమిటీ కన్వీనర్ జి.బుచ్చిలింగం సోమవారం తెలిపారు. అలాగే, ప్రతీ రెండు పార్లమెంటు నియోజకవర్గాలకు ఒక నాయకుడిని సమన్వయకర్తగా నియమించారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ పార్లమెంటు స్థానానికి టి. వీరేందర్‌గౌడ్, పెద్దపల్లి- బి.ఎన్.రెడ్డి, కరీంనగర్- వంగాల స్వామిగౌడ్, నిజామాబాద్- బొల్లం మల్లయ్యయాదవ్, జహీరాబాద్-ఎం. అమర్‌నాథ్‌బాబు, మెదక్- కొత్తకోట దయాకర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి- ఇ.పెద్దిరెడ్డి, సికింద్రాబాద్- రావుల చంద్రశేఖర్‌రెడ్డి, హైదరాబాద్- అలీ మస్కతీ, చేవెళ్ల- అరవింద్‌కుమార్ గౌడ్, మహబూబ్‌నగర్- గరికపాటి మోహన్‌రావు, నాగర్‌కర్నూలు- బక్కని నర్సింహులు, నల్లగొండ- రేవూరి ప్రకాశ్‌రెడ్డి, భువనగిరి- చాడ సురేశ్‌రెడ్డి, వరంగల్- సండ్ర వెంకటవీరయ్య, మహబూబాబాద్- లక్ష్మణ్‌నాయక్ రమావత్, ఖమ్మం- సామా భూపాల్‌రెడ్డిలను పరిశీలకులుగా నియమించారు. సమన్వయ కర్తలుగా ఆదిలాబాద్, పెద్దపల్లి- ఎం.డి.తాజుద్దీన్, కరీంనగర్, నిజామాబాద్- బొట్ల శ్రీనివాస్, మెదక్, మల్కాజ్‌గిరి- చిలువేరు కాశీనాథ్, జహీరాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్- అట్లూరి రమాదేవి, చేవెళ్ల, మహబూబ్‌నగర్- లక్ష్మణ్‌నాయక్, నాగర్‌కర్నూలు, నల్లగొండ- బక్కని నర్సింహులు, భువనగిరి, వరంగల్- ఎన్.నర్సిరెడ్డి, మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంటు స్థానాలకు నల్లూరి దుర్గాప్రసాద్‌ను సమన్వయకర్తగా నియమించారు.

స్థానికంగా ఉండరు..
సమయపాలన పాటించరు

- మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్న అధికారులు
- హైదరాబాద్‌లో నివాసం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ప్రజాప్రతినిధుల ఉదాసీనతే కారణమంటున్న స్థానికులు

ఆమనగల్లు : రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌కు చేరువలో ఉన్న ఆమనగల్లు మండలంలో పలు ప్రభుత్వ శాఖల పనితీరు అధ్వానంగా తయారైందన్న విమర్శలు వస్తున్నాయి. కొందరు అధికారులు, సిబ్బంది సైతం హైదరాబాద్‌లో నివాసం ఉంటూ మొక్కుబడిగా విధులు నిర్వర్తిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికంగా ఉండని, సమయ పాలన పాటించని అధికారుల మూలంగా వివిధ కార్యాలయాలకు పనుల నిమిత్తం వస్తున్న గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక, ప్రజాప్రతినిధుల ఉదాసీన వైఖరితో కొందరు అధికారులు ఆలస్యంగా విధులకు హాజరవుతూ గ్రామాల్లో సమస్యలకు కారణమవుతున్నారన్న అపవాదు ఉంది. ఆమనగల్లు మండలంలో పనిచేసే అధికారుల్లో మూడొంతుల మంది రాజధానిలోనే ఉంటూ నిత్యం రాక పోకలు సాగిస్తున్నారు. దీంతో ప్రధాన శాఖల కొందరు అధికారులు, సిబ్బంది ఉదయం 11 గంటల వరకు కార్యాలయాలకు చేరుకోకపోగా, మధ్యాహ్నం 3గంటలకే నిష్క్రమిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. స్థానికంగా కొందరు అధికారులకు నివాస గృహాలున్నా వారు అందులో నివాసముండటం లేదు. అదేవిధంగా గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు కూడా చాలామంది స్థానికంగా నివాసం ఉండక కొందరు చుట్టపు చూపులా వచ్చి పోతున్నారన్న విమర్శలున్నాయి. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా విధులు సరిగా నిర్వర్తించడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కూడా మండల అధికారుల్లో మార్పు రాలేదు. జిల్లాకు చివరగా ఉన్న ఆమనగల్లు మండలంలో అధికారులు వారికి ఇష్టమొచ్చిన సమయానికి విధులకు హాజరవుతున్నా ఉన్నతాధికారులు స్పందించడం లేదని తీరు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, మండల ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని స్థానికంగా, సమయ పాలన పాటించని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



నూతన సంవత్సర డైరీని ఆవిష్కరిస్తున్న గవర్నర్ దంపతులు, ఎస్టీయూటీఎస్ నాయకులు

ఎస్టీయూటీఎస్ నూతన సంవత్సర

డైరీ ఆవిష్కరణ

కీసర రూరల్ : రాష్ట్రోపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్రం (ఎస్టీయూటీఎస్) నూతన సంవత్సర డైరీని సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ ఇఎస్ఎల్. నరసింహన్ దంపతులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.భుజంగరావు, ప్రధానకార్యదర్శి జి.సదానందంగౌడ్, ఆర్థిక కార్యదర్శి బి.రవి, డైరీ కన్వీనర్ వెంకట సుధాకర్, కో-కన్వీనర్ ఎస్.ప్రభాకర్‌రావు, హెడ్ క్వార్టర్ సెక్రటరీ కరుణాకర్‌రెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, పరమేశ్, బి.వెంకటేశ్వర్లు, ఎస్.పాండురంగారెడ్డి, ఆర్.శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు

వేగవంతం చేయాలి

- గ్రామీణాభివృద్ధి పనులపై సమీక్ష
- మంత్రి మహేందర్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన తన నివాసంలో రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ జిల్లా అధికా రులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. కలెక్టర్ రఘునందన్‌రావుతోపాటు ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య, జడ్పీ సీఈవో రాజేందర్‌రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలతోపాటు బీటీ రోడ్ల నిర్మాణాల పురోగతిపై చర్చించారు. మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం 10శాతం మ్యాచింగ్ గ్రాంట్‌తో చేపట్టే పనులను నిర్లక్ష్యం చేయరాదని చెప్పారు. రంగారెడ్డి జిల్లాలో రూ.29 కోట్లు, వికారాబాద్ జిల్లాలో రూ.21 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ అందుబాటులో ఉన్నాయని పనుల్లో నాణ్యత కొరవడ కుండా చూడాలన్నారు. మెయినాబాద్, చేవెళ్ల కేంద్రాలతో పాటు తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల్లో జరుగుతున్న పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. తండాల్లో రోడ్ల నిర్మాణ పనులపై ఎక్కువ దృష్టిసారించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరవుతున్న అభివృద్ధి పనుల మీద పర్యవేక్షణ పెంచాలన్నారు. నత్తనడకన సాగుతున్న నిర్మాణాలు వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ హన్మంతరావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ రమేష్‌బాబు, ఈఈలు మోహన్‌రావు, సురేష్‌చంద్రారెడ్డి, ఉపాధి హామీ పీడీలు జాన్సన్, ప్రశాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల అధికారులు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ రఘునందన్‌రావు

ఢిల్లీలో పొగమంచు కారణంగా

ఎయిర్‌పోర్టులో నిలిచిన విమానం

ఇబ్బందుల్లో ప్రయాణికులు

శంషాబాద్ : ఢిల్లీలో పొగమంచు కారణంగా సోమవారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఓ విమానం 5గంటలపాటు నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఢిల్లీ వెళ్లే స్పైస్ జెట్ విమానం షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 5.58 గంటలకు బయలుదేరాల్సి ఉంది. అందులో వెళ్లే ప్రయాణికులు కూడా బోర్డింగ్ పూర్తయ్యి విమానంలో కూర్చున్నారు. అయితే ఆ విమానం దిగాల్సిన ఢిల్లీ విమానాశ్రయంలో పొగమంచు అలుము కుంది. దీంతో విమానాన్ని ఇక్కడే నిలిపి వేశారు. దాదాపు 5గంటలపాటు ఇక్కడే ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ఆ తరువాత ఎయిర్‌పోర్టు సిబ్బంది ఢిల్లీ విమానాశ్రయంలో పొగ మంచు తగ్గిపోగానే విమానాన్ని ఢిల్లీకి పంపించారు.